ప్రజాశక్తి

మంగళవారం 24 జనవరి 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఉక్కుపై రాజకీయ ఉద్యమం ఉధృతం

- త్వరలో అఖిలపక్ష పార్టీలతో సమావేశం
- 30న విశాఖలో జరిగే ప్రజా గర్జన సభను జయప్రదం చేయండి
- రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజాప్రతినిధులు, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు

ఉక్కు పోరాటాన్ని ఉధృతం చేస్తామని చేతులెత్తి అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి, పలువురు కార్పొరేటర్లు, ఉక్కు నేతలు

ప్రజాశక్తి - గాజువాక (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాజకీయ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని విశాఖ జిల్లా గాజువాక నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు అన్నారు. ఈ నెల 30న ఉక్కు నగరంలోని తృష్ణా మైదానంలో జరిగే ఉక్కు ప్రజా గర్జన సభకు కుటుంబాలతో తరలిరావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. త్వరలో అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేస్తామని తీర్మానించారు. ఈ నెల 30న జరిగే ఉక్కు ప్రజా గర్జన సభకు మద్దతుగా సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు అధ్యక్షతన సోమవారం గాజువాకలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. నియోజకవర్గంలోని సిపిఎం, సిపిఐ, వైసిపి, టిడిపి కార్పొరేటర్లు సహా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. త్వరలో అందరి ఎమ్మెల్యేలతో కలిసి పొలిటికల్ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఇప్పటికే ఉక్కు పరిరక్షణ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. ఈ నెల 30న జరిగే ప్రజా గర్జన సభ తరువాత వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టాలని, వాటన్నింటికీ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చేస్తున్న ఉద్యమాన్ని అభినందించారు. సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకం నిర్ణయాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలన్నారు. ఉక్కు కర్మాగారం గాజువాక అభివృద్ధికి ఆర్థిక పునాదివంటిదన్నారు. టిడిపి కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, బొండా జగన్, కాకి గోవింద్ రెడ్డి, గంధం మిగతా 2లో..



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి, వేదికపై పలు పార్టీల కార్పొరేటర్లు

యువ నటుడు

సుధీర్ వర్మ అనుమానాస్పద మృతి

సుధీర్ వర్మ (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి - కంచరపాలెం

టాలీవుడ్ యువ నటుడు సుధీర్ వర్మ అనుమానాస్పదంగా మృతిచెందిన సంఘటన సినీ పరిశ్రమలోనూ, విశాఖలోనూ కలకలం సృష్టిస్తోంది. విశాఖలోని తెన్నేటినగర్ ప్రాంతానికి చెందిన సుధీర్ వర్మ దర్శకుడు రాఘవేంద్రరావు సమర్పణలో వచ్చిన కుందనపు బొమ్మ చిత్రంలో హీరోగా నటించారు. అంతకముందు సెకండ్ హ్యాండ్, షూట్ అవుట్ ఎట్ ఆలేరు చిత్రాల్లో నటించారు. ఇదిలా ఉండగా.. సుధీర్ వర్మ ఏదైనా ఉద్యోగం చేయాలని భావించాడని, సరైన ఉద్యోగం లభించకపోవడంతో మనస్తాపానికి గురై పది రోజుల కిందట హైదరాబాద్‌లోని షాద్‌నగర్‌లో పురుగుల మందు మిగతా 2లో..

సమస్యలపై 108 ఉద్యోగుల రిలే దీక్ష

ప్రజాశక్తి- కలెక్టరేట్ : 108 వాహనాల ఇఎంటి, పైలట్‌లను ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి, వారిని రెగ్యులర్ చేయడం ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని 108 ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) విశాఖ జిల్లా సమన్వయకర్త బి.శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సాయికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద 108 ఉద్యోగులు నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో 108 సిబ్బందికి సర్వీసును బట్టి వెయిటేజ్ మార్కులు ఇవ్వాలన్నారు.అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ సంస్థ వచ్చాక తొలగించిన వారందరినీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు. 108 వాహనానికి ప్రమాదం జరిగితే, ఉద్యోగులను బాధ్యులను చేసి తొలగించడం సరికాదన్నారు. కార్మిక చట్టాలను మిగతా 2లో..

డాక్టర్ బిందు మౌనికకు బంగారు పతకం

వార్త 2లో..

అన్ని తరగతులనూ మోసగించిన జగన్

వార్త 2లో..

పోర్టు ఆసుపత్రిని ప్రైవేటుపరం చేయొద్దు : సిపిఎం

వార్త 8లో..

పరిశోధనలు విస్తృతం కావాలి

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న విసి ప్రసాద్‌రెడ్డి, తదితరులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : బేసిక్ సైన్సెస్‌లో పరిశోధనలు విస్తృతం కావాలని, లైఫ్ సైన్సెస్ సజీవమని, నిత్యనూతనమని ఎయు విసి ఆచార్య పివిజిడి.ప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఎయు హ్యూమన్ జెనిటిక్స్ విభాగం గోల్డెన్ జూబ్లీ సంవత్సరాన్ని పురస్కరించుకుని ఇండియన్ సొసైటీ ఆఫ్ హ్యూమన్ జెనిటిక్స్ 47వ వార్షికోత్సవ సమ్మేళనాన్ని ఎయు కన్వెన్షన్ సెంటర్‌లో ఆయన ప్రారంభించారు. 'న్యూ జెనిటిక్స్ అండ్ ఇట్స్ కంట్రిబ్యూషన్ టు హ్యూమన్ హెల్త్ అండ్ వెల్త్' అంతర్జాతీయ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సంవత్సరం నుంచి కంప్యూటర్ సైన్స్, జెనిటిక్స్ శాస్త్రాల సమ్మేళనంతో బి.టెక్ కోర్సు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన రెడ్డి ఉన్నత విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ఎయులో అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఆలోచనలను ఆవిష్కరణలుగా, పారిశ్రామిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి అవసరమైన సహకారం అందిస్తామన్నారు. సదస్సు చైర్మన్ జి.పద్దయ్య సదస్సు ఆవశ్యకత, జెనిటిక్ రంగంలో జరుగుతున్న నూతన పరిశోధనలు, ఆవిష్కరణలను వివరించారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ హ్యూమన్ జెనిటిక్స్ అధ్యక్షుడు డాక్టర్ మోనిక్ బెనర్జీ మాట్లాడుతూ జినోమిక్స్ రంగంలో పరిశోధకుల సంఖ్య తక్కువగా ఉందని, దీని సంఖ్య పెరగాలని అన్నారు. ప్రశ్నించడం వల్ల నేర్చుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. కన్వీనర్ డాక్టర్ సుబ్రత చక్రవర్తి, కెసి.మల్హోత్ర పాల్గొన్నారు.

బీచ్ రోడ్డు వైపే మొగ్గు..!

- మార్చిలో జి-20, ఇన్వెస్టిమెంట్ సదస్సుల హడావుడి
- జివిఎంసి ద్వారా రూ.75 కోట్ల పనులు
- మరో రూ.75 కోట్ల వరకూ వివిధ శాఖల వ్యయం
- మురికివాడలు, ప్రజల పరిస్థితులను మార్చే పనులేవీ జరగకపోవడంపై విమర్శలు

సోమవారం పరిశ్రమల అధిపతులతో జరిగిన సమావేశంలో సదస్సుల వివరాలను వెల్లడిస్తున్న మంత్రి అమర్‌నాథ్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఈ ఏడాది మార్చి మొదటి, చివరి వారాల్లో విశాఖ నగరం మళ్లీ అంతర్జాతీయంగా చర్చనీయాంశం కానుంది. మార్చి మొదటి వారంలో 'ఇన్వెస్ట్‌మెంట్ సదస్సు'కు, అదే నెల 28, 29 తేదీల్లో జి-20 దేశాల సదస్సుకు విశాఖ నగరం వేదిక కానుంది. ఈ నేపథ్యంలో అభివృద్ధి పనులు బీచ్ రోడ్డువైపే జరుగుతున్నాయి. మిగతా ప్రాంతమంతా విస్మరింపబడుతోంది.

విశాఖ ఇప్పుడిప్పుడే అంతర్జాతీయ నగరంగా పేరు తెచ్చుకోలేదు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్, పోర్టు ట్రస్ట్, ఇతర సంస్థలు ఏర్పడ్డాకే ఈ పేరు సార్థకమైంది. తాజాగా వీటి ధ్వంసానికి కేంద్రంలోని బిజెపి సర్కారు విధానపత్రం తయారు చేయడంతో ఈ ప్రాంత ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నది ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. అన్ని ప్రాంతాలనూ సమానంగా అభివృద్ధి చేసి అందులో ప్రజల శ్రమ పాత్రను పెంచే బదులు బడా కార్పొరేట్ల వ్యాపార కార్యకలాపాలకు వేదికగా విశాఖను మార్చేసే యత్నాలు ఊపందుకుంటున్నాయి. గంగవరం పోర్టును అదానీ చేజిక్కించుకోవడం తాజా తార్కాణం. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌పైనా దృష్టి పడిన సంగతి తెలిసిందే. విశాఖ పోర్టులో ఒక్కొక్కటిగా బెర్తులన్నీ పిపిపిలో వెళ్లిపోతుండగా, మూడు నెలల క్రితం చారిత్రాత్మక పోర్టు ఆసుపత్రిని కూడా పిపిపిలో ఇచ్చేశారు. మరోవైపు విశాఖను ఎపి ఎగ్జిక్యూటివ్ కేపిటల్‌గా ప్రభుత్వం ప్రకటించింది. మరో రెండు నెలల్లో రాజధాని ప్రకటన వస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున స్వయంగా విసిసిఐ సమావేశంలో మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

'ఉక్కు'పై రాజకీయ ఉద్యమం ఉధృతం

శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, మొల్లి ముత్యాలనాయుడు మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే ప్రజా గర్జన సభకు భారీ ఎత్తున జనాన్ని సమీకరిస్తామని తెలిపారు. వీధివీధినా ప్రచారం చేపట్టి ఉక్కు పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. వైసిపి కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, ఇమ్రాన్, బొడ్డు నర్సింహపాత్రుడు, ఉరుకూటి చందు మాట్లాడుతూ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఉద్యమానికి తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. సిపిఐ కార్పొరేటర్ ఎజె.స్టాలిన్, జనసేన కార్పొరేటర్ దల్లి గోవింద, 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ కుట్రలను పోరాటాలతో తిప్పికొడతామన్నారు. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు జె.అయోధ్యరాం, డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జీవనాడి విశాఖ స్టీల్‌ప్లాంట్ అని తెలిపారు. దీని నిర్మాణం కోసం రూ.5 వేల కోట్లు పెట్టుబడి పెడితే.. దాంతోపాటు మరో రూ.50 వేల కోట్లను వివిధ పన్నుల రూపంలో కేంద్రానికి ప్లాంట్ చెల్లించిందని తెలిపారు. వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ప్లాంట్‌ను కాపాడుకోవడానికి ఎంతటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పోరాట కమిటీ నేతలు జి.గణపతి రెడ్డి, బొడ్డు పైడిరాజు, నీరుకొండ రామచంద్రరావు, కాంద్రేగుల శ్రీనివాసరావు, వరసాల శ్రీనివాసరావు, విళ్లా రామ్మోహన్ కుమార్, కరణం సత్యారావు పాల్గొన్నారు.

బీచ్ రోడ్డు వైపే మొగ్గు..!

వెల్లడించారు. ఈలోగానే ప్రపంచ స్థాయి ఇన్వెస్ట్‌మెంట్ సదస్సులు జరుగనుండడంతో 'రాజధాని' ప్రకటన వచ్చేలోపు విశాఖకు కొత్త సొబగులు అద్దాలన్న ప్రణాళిక నడుస్తోంది.

అసలు సమస్య ఎక్కడ?

నగరంలోని బీచ్‌రోడ్డులోనే రూ.కోట్లు వ్యయం చేయడం గత, ప్రస్తుత పాలకులకు అలవాటుగా మారిపోయింది. విశాఖ అభివృద్ధి చెందిన నగరాల సరసన చేరినప్పటికీ అందుకోసం పాలకులు తీసుకుంటున్న ప్రామాణికాలు లేదా కొలమానాలు అత్యంత అధ్వానంగా ఉంటున్నాయి. విశాఖ అంటే ఆర్‌కె బీచ్ లేదా కైలాసగిరి, పెద్ద పెద్ద హోటళ్లు ఉన్న ఏరియా అయిన బీచ్ రోడ్డు మాత్రమే అన్న రీతిలో ఏటా రూ.కోట్లు ఖర్చు చేస్తుండడం విమర్శలకు తావిస్తోంది. ప్రభుత్వ రంగ సంస్థల విస్తరణతో విశాఖ ప్రపంచానికే రోల్‌మోడల్‌గా నిలిచిందనడంలో ఎలాంటి సందేహమూ లేదు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో అనేక పరిశ్రమలు, సేవా, మార్కెట్ రంగం విస్తరించాయి. కానీ విశాఖ నగర సమగ్రాభివృద్ధికి జరుగుతున్న నిధుల ఖర్చులో ఈ దృష్టి పాలకులకు లేకుండా పోతోంది. త్వరలో జరగనున్న సదస్సుల ద్వారా ఈ ప్రాంతానికి అంతర్జాతీయంగా మరింత ఖ్యాతి తేవాలన్న దృష్టితో అధికార యంత్రాంగం ఉందన్నది నిజమే. అయితే ఖర్చు జరిగే తీరు విమర్శలకు తావిస్తోంది. బీచ్ రోడ్డులో సుందరీకరణ, ఇతర పనుల కోసం సుమారు రూ.75 కోట్లను జివిఎంసి వెచ్చించనున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ రాజాబాబు తాజాగా వెల్లడించారు. అదే సమయంలో విఎంఆర్‌డిఎ, టూరిజం ఇతర శాఖల ద్వారా కూడా మరో రూ.75 కోట్ల వరకూ ఖర్చయ్యే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. చంద్రబాబు హయాంలోనూ సిఐఐ సదస్సుల సందర్భంగా బీచ్ రోడ్డులో భవనాలకు రంగులు వేసి, రోడ్ల మరమ్మతులకు రూ.కోట్లు ఖర్చుపెట్టారు. మిగతా నగరంలోని మురికి వాడలు, ప్రజల పరిస్థితులను మార్చే పనులేవీ జరగలేదు. తాజాగా వైసిపి హయాంలోనూ ఇదే దర్శనమిస్తోంది. గతంతో పోల్చితే విశాఖ నగర సహజ సిద్ధమైన అందం దెబ్బతిందన్న విమర్శలు పెరిగాయి.

సుధీర్ వర్మ అనుమానాస్పద మృతి

తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. దీంతో అతనికి అక్కడి ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి, విశాఖకు తీసుకువచ్చి జిల్లా పరిషత్ సమీపంలోని ఎల్‌జి ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. దీంతో హైదరాబాద్ నుంచి పోలీసులు ఎల్‌జి ఆసుపత్రికి వచ్చి సుధీర్ వర్మ నుంచి స్టేట్‌మెంట్ తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా విశాఖలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతడు సోమవారం మృతి చెందాడు. అనుమానాస్పద మృతి కింద పోలీసులు కేసు నమోదు చేశారు. సుధీర్ వర్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు ఎల్‌జి ఆసుపత్రి యాజమాన్యం అప్పగించాల్సి ఉన్నా అలా చేయలేదు. నేరుగా మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేయడంతో వారు అంత్యక్రియలు చేసేశారు. ఇదిలా ఉండగా సుధీర్ వర్మ మృతి చెందిన విషయాన్ని టాలీవుడ్ హీరో సుధాకర్ కోమాకుల సోషల్ మీడియా వేదికగా తెలియజేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది.

సమస్యలపై 108 ఉద్యోగుల రిలే దీక్ష

అనుసరించి వేతనాలు చెల్లింపు, 8గంటల పని విధానాన్ని అమలు చేయాలని పని ఒత్తిడి తగ్గింపు, పిఎఫ్, ఇఎస్ఐ, ఇతర సౌకర్యాల కల్పనలో యాజమాన్యం సగం మొత్తాన్ని భరించాలన్నారు. వాహనాల కండిషన్ మెరుగుపరచాలన్నారు. తమ సమస్యలను పరిష్కరించకుంటే సమ్మె చేయకతప్పదని హెచ్చరించారు కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి బి.పరమేశ్వరరావు, జనార్ధన్, మహేష్, నాయుడు,లోవరాజు, శివ, ఎం.లోవయ్య, కొండబాబు, దేవుడుబాబు పాల్గొన్నారు.

డాక్టర్ బిందు మౌనికకు బంగారు పతకం

ప్రజాశక్తి-విశాఖపట్నం

కెజిహెచ్ పూర్వ గైనకాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ కె.శారదాబాయి పేరిట నెలకొల్పిన బంగారు పతకం డాక్టర్ బి.బిందు మౌనికకు దక్కింది. 2021లో యూనివర్సిటీ పిజి గైనకాలజీ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన డాక్టర్ బి. బిందు మౌనికకు సోమవారం ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు బంగారు పతకాన్ని అందజేశారు. కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ కుమార్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.మధుసూధన్ బాబు, కెజిహెచ్ గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ వైఎల్.నరసింగరావు, ప్రొఫెసర్ కెవిఎస్.సంధ్యాదేవి తదితరులు పాల్గొన్నారు.

శారదాబాయి బంగారు పతకం పొందిన బిందు మౌనికతో వైద్య ప్రముఖులు

ప్రతిష్టాత్మకంగా గ్లోబల్ ఇన్వెస్టిమెంట్, జి 20 సదస్సులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : మార్చిలో విశాఖలో జరగనున్న రెండు అంతర్జాతీయ సదస్సులను విజయవంతం చేసేందుకు వివిధ పరిశ్రమల యాజమాన్యాలు సహకరించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి, విశాఖ జిల్లాలలోని భారీ పరిశ్రమల ప్రతినిధులతో సోమవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన కన్సల్టెంట్ కం ఇంట్రాక్షన్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. మార్చి 3, 4 తేదీల్లో గ్లోబల్ ఇన్వెస్టిమెంట్ సదస్సు, 28, 29, 30 తేదీల్లో జి 20 సదస్సు విశాఖలో ప్రతిష్టాత్మకంగా జరుగనున్నాయన్నారు. వాటి ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో కలెక్టర్ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

అన్ని తరగతులనూ మోసగించిన జగన్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : జగన్ పాలనలో మూడున్నరేళ్లలో అన్ని తరగతుల వారూ దగాపడ్డారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వంగలపూడి అనిత విమర్శించారు. సోమవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ యువత, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు అందరూ మోసపోయారన్నారు. బాధితులందరి కోసం లోకేష్ పాదయాత్ర చేయాలని నిర్ణయించుకున్నారన్నారు. యువగళం పేరు బయటకు వచ్చిన నాటి నుంచీ వైసిపి నేతలు ఉలిక్కి పడుతున్నారన్నారు. జగన్ హయాంలో జరిగిందేమీ లేదన్నారు.

లోకేష్ పాదయాత్రపై ఉలుకెందుకు ?

లోకేష్ పాదయాత్ర చేస్తానంటే వైసిపి ప్రభుత్వానికి ఉలుకెందుకని టిడిపి విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోజు రోజుకూ టిడిపిపై ప్రజల ఆదరణ పెరుగుతుండడం, మరోవైపు లోకేష్ పాదయాత్రకు మద్దతు దక్కుతుండటంతో వైసిపిలో వణుకుపుట్టిందన్నారు. లోకేష్ చేపట్టనున్న పాదయాత్రకు స్వచ్ఛందంగా యువత తరలిరానున్నారని, ఆటంకం కల్పించడం. సరికాదని అన్నారు. సమావేశంలో టిడిపి దక్షిణ నియోజకవర్గం ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, పార్టీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, తోట రత్నం పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టం చేయాలి

నినాదాలు చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి- కలెక్టరేట్ : పదేళ్ల కాలపరిమితి ముగిసిన ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ పొడిగింపునకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్ సరిపోదని, దీనిపై అసెంబ్లీలో చట్టం చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మద్దెల సుబ్బన్న, టి.చిరంజీవి డిమాండ్ చేశారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సు తెచ్చి, జిఒ7 జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎల్ఐసి దరి అంబేద్కర్ విగ్రహం వద్ద విజయోత్సవం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ పాతచట్టంలోని లోపాలు, కొత్తగా జారీ చేసిన ఆర్డినెన్సుపై అసెంబ్లీలో చర్చించి దీనికి శాశ్వత చట్టరూపం తేవాలని డిమాండ్ చేశారు. నిర్దిష్టగడువుతో నిమిత్తం లేకుండా సమాజంలోని అన్ని తరగతులతో సమానంగా దళిత, గిరిజనులు సమగ్ర అభివృద్ధి చెందే వరకు దీన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఎస్‌సి కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి, దళితుల ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. దళితులకు కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులు నిర్ధేశించిన గడువులోగా ఖర్చు చేయలేకపోతే, వాటిని రద్దు చేయకుండా మరుసటి ఏడాది నిధుల్లో కలిపేలా సబ్‌ప్లాన్‌కు సవరణ చేయాలని కోరారు.

ప్రయివేటీకరణతో రిజర్వేషన్లకు గండం

ప్రజాశక్తి - కలెక్టరేట్: స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణతో రిజర్వేషన్లు పోతాయని, తద్వారా దళితులు, గిరిజనులు ఇతర బలహీన వర్గాల వారికి ఉద్యోగాలు లేకుండా పోతాయని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష కార్యదర్శులు టి. నూకరాజు, ఉరుకూటి రాజు ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన 662వ రోజు దీక్షల్లో మున్సిపల్ కార్మికులు, యుజిడి వర్కర్స్ యూనియన్ నాయకుడు ఇ.ఆదినారాయణ, రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్.సూరప్పడు, రాంప్రభు, నాయుడు పాల్గొన్నారు.

నగర సుందరీకరణపై దృష్టి

ప్రజాశక్తి- ఎంవివి.కాలనీ : విశాఖలో త్వరలో ప్రతిష్టాత్మక జి20 సదస్సు జరగనున్న నేపథ్యంలో నగర సుందరీకరణపై అధికారులు దష్టి సారించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి సూచించారు. సోమవారం జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి బీచ్ రోడ్‌లోని వరుణ్ బీచ్‌పార్క్, తదితర ప్రాంతాల్లో పర్యటించారు. మార్చి నెలలో జరగనున్న జి20 సదస్సుకు వచ్చే ప్రముఖులు నోవాటెల్ హోటల్‌లో బస చేయనున్నట్టు తెలిపారు.

పత్రిక ప్రకటన

శృంగవరపుకోట పోలీస్‌స్టేషన్ వారి క్రైమ్ నెంబరు 136/2010 U/s 498 (A1 I.P.C) కేసులో ముద్దాయి అయిన కొమ్మూరి వెంకట వరహా నర్సింహారావు @ శ్రీనివాసరావు, తండ్రి అప్పారావు వయస్సు 37 సం॥లు బిస్కెట్ ఏజెంట్, సుజాతనగర్ పెందుర్తి గ్రామము పెందుర్తి మండలం విశాఖపట్నం జిల్లా అను వారిపై శృంగవరపుకోట జుడిషియన్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ గారు సెక్షన్ 82 CRPC ప్రకారం ప్రకటించబడ్డ ముద్దాయిగా ప్రకటన జారీ చేసిఉన్నారు. కావున శృంగవరపుకోట సబ్ ఇన్‌స్పెక్టర్ గారు పేపరు ప్రకటన జారీ చేయడమైనది. ఈనోటీసు జారీకాబడినందున వెంటనే శృంగవరపుకోట జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్టులో హాజరుకావలసినదిగా కోరడమైనది.

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE, AT : VISAKHAPATNAM
I.P. 48/2022

Between :
Talluri Narayana Rao,
S/o. T. Appala Swamy, Hindu,
aged 62 years,
R/at. Qtr. No.R13 & 14,
HSL Quarters, Scindiya New Colony, Gandhigram Post,
Visakhapatnam-530005
...Petitioner
And:
P. Murali Krishna & 10 others
...Respondents

GENERAL NOTICE

The public are hereby informed that the above petitioner filed the above I.P. 48/2022 on the file of the Hon'ble II Addl. Senior Civil Judge Court, at Visakhapatnam to declare him as an insolvent and the matter stands posted to **03-02-2023** for hearing. So public are hereby informed that any objections can be raised in the above case before the Hon'ble Court on **03-02-2023** either in person or through an Advocate at **10:30 A.M.**

(By the Order of the Hon'ble II Addl. Senior Civil Judge Court, At Visakhapatnam)
K. SIVA PRASAD,
Advocate
Visakhapatnam,
Cell: 9848892735.

BEFORE THE HONOURABLE DISTRICT CONSUER REDRESSAL COMMISSION –II, AT: VISAKHAPATNAM
C.C.202/2022

Between:
J. Vishnu Mani Kumar and 2 others
(2nd & 3rd complainats are rep, by 1st complainant) ...Complainants
And:
The Jayalakshmi M A M Co-operative Society Limited,
Rep. by its Branch Manager
and another. ...Opposite Parties

NOTICE/SUMMONS

To.
Opposite Party No.1:
The Jayalakshmi M A M Co-operative Society Limited, Kakinada
Rep. by its Branch Manager,
Behind Canara Bank,
Backside Street, Yendada,
Visakhapatnam, (A.P)- 530045.
Opposite Party No.2:
The Jayalakshmi MAM Co-operative Society Limited,
Head office Sri Nilayam,
Koppala Nageswara Rao Veedhi,
Back side of IOC Petrol bunk,
Kakinada, Kakinada District

Please take notice that the above case was filed by the complainants against both of you for causing deficiency of service by the opposite parties and the same was stands posted to serve notice to you for your appearance. Both of you, therefore, required to appear either in person or through an Advocate on **03-02-2023 at 10.30 A.M.** before the Hon'ble Commission, failing which both of you will be set ex-parte and the matter will be decided in your absence.

(By Order of the Commission)
J. Vishnu Mani Kumar, (Complainant)
S/o Satyabbulu, D.No.1-1,
Maduturu,Atchutapuram, Anakapalli.
Cell: 7893933348.

గురుకుల పాఠశాల పీడీ సస్పెన్షన్

ప్రజాశక్తి - ఆరిలోవ : విద్యార్థుల ఘర్షణ కేసులో శ్రీకృష్ణాపురం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సుధాకర్‌ను సస్పెండ్ చేశారు. ప్రిన్సిపల్ ఫ్లోరెన్స్‌కు షోకాజు నోటీసు జారీ చేశారు. శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాలలో పదోతరగతి విద్యార్థిపై అదే కళాశాల ఇంటర్ విద్యార్థులు దాడి చేసిన సంగతి తెలిసిందే. దీనిపై గురుకుల పాఠశాలల జెడి సంజీవిరావు విచారణ చేసి పైఅధికారులకు ఇచ్చిన నివేదిక ఆధారంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల రాష్ట్ర సెక్రటరీ పావన్‌కుమార్ ఆదేశాల మేరకు సుధాకర్‌ను సస్పెండ్‌చేశారు.

26న సామూహిక అక్షరాభ్యాసం

ప్రజాశక్తి - ఆరిలోవ : వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీవిజేత స్కూల్లో ఈ నెల 26న ఉచిత సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ వైసి.రాజు తెలిపారు. అక్షరాభ్యాసం చేసుకునే పిల్లలకు జ్ఞాన సరస్వతీ ఆలయంలో పూజ చేయబడిన పలక, బలపం ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. అక్షరాభ్యాసం చేసుకొని తమ పాఠశాలలో చేరే పిల్లలకు యూనిఫారం, పుస్తకాలు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఆడ దూడలు పుట్టేలా కృత్రిమ గర్భధారణ

ప్రజాశక్తి -పిఎం పాలెం : ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన జాతీయ అభివృద్ధి పథకం కింద లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ ద్వారా పశు పునరుత్పత్తి పాడి రైతులకు ఎంతో ఉపయోగకరమైందని మధురవాడ వెటర్నరీ డాక్టర్ ఆర్.అరుల్ తెలిపారు. లింగ నిర్ధారణ వీర్యంతో కృత్రిమ గర్భధారణ ఎబిఐపి ఇంజక్షన్ ద్వారా 90 శాతం ఆడ దూడలు పుట్టేందుకు అవకాశం ఉందన్నారు. నగరంలో పాల వ్యాపారం చేస్తున్న పాడి రైతులకు ఇది మంచి అవకాశమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పథకంలో చేరాలనుకునే పాడి రైతులు ముందుగా ఎబిఐపి ఇంజక్షన్‌కు రూ.500 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ ప్రక్రియలో ఆవుకు మగ దూడ పుట్టినట్లయితే మరోసారి అవకాశం కల్పించి ఇంజక్షన్ వేస్తామని చెప్పారు. రెండో సారి కూడా మగ దూడ పుడితే రైతు కట్టిన రూ.500 తిరిగి అందజేస్తామని తెలిపారు.

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి-సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామిని సోమవారం పలువురు ప్రముఖులు వేర్వేరుగా దర్శించుకున్నారు. స్వామిని దర్శించిన వారిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షులు వంగలపూడి అనిత, ఏపీ అష్టకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండిగింజల విజయలక్ష్మి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండిగింజల చంద్రమౌళి ఉన్నారు. వీరికి ఆలయ అధికారులు సాగరంగా స్వాగతం పలికారు. వీరు ముందుగా కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. బేడా మండపం చుటూట ప్రదక్షిణ చేశారు. స్వామి అంతరాలయంలోనూ, గోదాదేవి సన్నిధిలోను గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపారు.

25న ఓటర్ల చైతన్య సభ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈ నెల 25న ఎంవిపి.కాలనీలోని ఎఎస్.రాజా గ్రౌండ్స్‌లో ఓటర్ల చైతన్య సభను నిర్వహిస్తున్నట్లు ఓటర్స్ ఫోరం ఫర్ బెటర్ డెమోక్రసీ రాష్ట్ర అధ్యక్షుడు గాడి బాలగంగాధర్ తెలిపారు.

ఎల్‌వి.పాలెంలో సమగ్ర భూ సర్వే

ప్రజాశక్తి- ఆనందపురం : ఆనందపురం మండలంలోని ఎల్‌వి.పాలెం రెవెన్యూ పరిధిలో సమగ్ర భూ సర్వే డ్రోన్ ఫ్లయింగ్ పనులు సోమవారం ప్రారంభించారు. ఆనందపురం హైస్కూల్ దగ్గర డ్రోన్ ఫ్లయింగ్ చేశారు. ఒకటి రెండు రోజుల్లో ఈ ఫ్లయింగ్ పనులు పూర్తికాగానే సర్వేయర్లతో ఫీల్డ్‌కి వెళ్లి సర్వే చేస్తారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ, రైతులందరూ సమగ్ర భూసర్వేను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చందక లక్ష్మి, లొడగల రమణ, ఎంపిటిసి రౌతు వెంకటరావు, షినగం చిన్న రామారావు, పాండ్రంకి అప్పారావు, వైస్ సర్పంచ్ కంచుబోయిన శ్రీను, పైడిరాజు, దొంతల వెంకటనారాయణ, శంకరరావు, విఆర్ఓ అప్పల రెడ్డి, సెక్రెటరీ శ్రీరామ్‌మూర్తి పాల్గొన్నారు.

డ్రోన్ ఎగరవేస్తున్న సర్పంచులు, అధికారులు

ఆకట్టుకున్న పురూలియా చాహు నృత్యం

ప్రజాశక్తి -మధురవాడ : ప్రపంచ వారసత్వ సాంస్కృతిక నృత్యంగా యునెస్కో గుర్తింపు పొందిన ప్రసిద్ధ బెంగాలీ కళాకారుల పురూలియా చాహు నృత్య ప్రదర్శన అలరించింది. గీతం హెరిటేజ్ క్లబ్, స్పిక్‌మేకే సంస్థ సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో బెంగాలీ కళాకారుల బృందం తమాల్ కాంతి రజాక్ నేతృత్వంలో సంప్రదాయ వేషధారణ, సంగీతంతో పురూలియా చాహు నృత్యాన్ని ప్రదర్శించింది. దుర్గాదేవి వేషధారణతో పాటు శివుడు, రాక్షసులు, అడవి మృగాలను వేదికపై ఆవిష్కరిస్తూ చేసిన నృత్యం ఆహుతులను మైమరపింపజేసింది. కార్యక్రమాన్ని ప్రియదర్శిని ఘోష్ ప్రారంభించగా, గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్, గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవటం, గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటిస్ అండ్ సోషల్ సైన్సెస్ డైరక్టర్ ప్రొఫెసర్ బి.నళిని, గీతం స్పిక్‌మేకే కో-ఆర్డినేటర్ డాక్టర్ అముక్తమాల్యద తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ సిఎం క్రికెట్ టోర్నీ ప్రారంభం

ప్రజాశక్తి - ఆరిలోవ : వైఎస్ఆర్ సిఎం క్రికెట్ టోర్నమెంటును రెండో రోజు 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ సమక్షంలో వైసిపి జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు సోమవారం ప్రారంభించారు. ఆయన ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ, యువతలో స్నేహ పూర్వక వాతావరణం ఏర్పడేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అక్కరమాని వెంకటరావు, ఎపిఐఐసి డైరెక్టర్ అప్పారావు, ఉమ్మడి దాసు, మువ్వల సురేష్, అప్పగిరి, గుడ్ల సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

కానిస్టేబుల్ అరెస్టు

ప్రజాశక్తి -మధురవాడ : పోతిన మల్లయ్యపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఎఆర్ కానిస్టేబుల్‌తో పాటు మరో వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ వై.రామకృష్ణ తెలిపారు. తెర్లపల్లి రామసంతోష్ కుమార్ దిశా పోలీస్ స్టేషన్ నైన్ మొబైల్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇతను మంగమూరిపేట నుంచి కైలాసగిరి వరకు పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్నాడు. టూ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సమయంలో పందిమెట్ట ప్రాంతానికి చెందిన సునీల్‌తో ఇతనికి పరిచయం ఏర్పడింది. గత నాలుగు నెలల నుంచి రుషికొండ బీచ్, రామానాయుడు స్టూడియో, ఐటి సెజ్ ప్రాంతాల్లో వచ్చే ప్రేమికులతో పాటు ఆరుబయట మద్యం తాగుతున్న వారిని టార్గెట్ చేసుకొని సునీల్‌తో కలిసి కానిస్టేబుల్ డబ్బులు డిమాండ్ చేస్తూ ఉండేవారు. ఈ నెల 19వ తేదీన సునీల్‌ను పలువురు పట్టుకొని ఆరిలోవ పోలీసులు అప్పగించారు. వీరిద్దరిపై ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

గంజాయి విక్రయిస్తున్న నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి- మధురవాడ : పోతిన మల్లయ్యపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని గంజాయి విక్రయిస్తున్న నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ వై.రామకృష్ణ తెలిపారు. మిదిలాపురి ఉడాకాలనికీ చెందిన అరవింద్ కౌశల్, కంచరపాలెం చెందిన వేమగిరి రాజీవ్, మర్రిపాలెంనకు చెందిన బండారు కృష్ణచైతన్య, సుజాతనగర్‌కు చెందిన నాగ సందీప్ సోమవారం ఉదయం వుడా రోడ్డులో గంజాయిని విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 600 గ్రాముల గంజాయి, ఒక కారు, ఒక సెల్ ఫోన్ సీజ్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - ఆరిలోవ : కైలాసగిరి రెవెన్యూ కాలనీ విద్యుత్ ఫీడర్ల నిర్వహణలో భాగంగా మంగళవారం విశాలాక్షినగర్, సంజీవ్‌నగర్ కాలనీ, రెవెన్యూ కాలనీ, నాటుకోళ్ళ రోడ్డు, చలపతినగర్, హనుమంతువాక కొండవాలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ పి.శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆయా ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల కేక్ కట్ చేయడంతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టారు.

భీమునిపట్నం : స్థానిక టిడిపి కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు ద్వారా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, నాయకులు పాసి నరసింగరావు, డిఎఎన్ రాజు, జి.స్వామినాయుడు, కోరాడ రమణ, యరబాల అనీల్‌ప్రసాద్, బోయి వెంకటరమణ, పిట్టా సురేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు నారా లోకేష్ ఫౌండేషన్ అధ్యక్షులు టి.సంతోష్‌రాజా ఆధ్వర్యాన తగరపువలస జంక్షన్ నుంచి భీమిలి పార్టీ కార్యాలయం వరకు మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు.

మధురవాడ : మధురవాడలోని ద్రోణంరాజు కల్యాణమండపం సమీపంలో ఉన్న వైజాగ్ ఓల్టేజ్ హోమ్‌లో లోకేష్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేకు కట్ చేశారు. వృద్ధులకు పండ్లు, మిఠాయిలు పంపిణీచేశారు. వారికి మధ్యాహ్న భోజనాలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తమ్మినేని మోహన్, చింతాడ వరకుమార్, వలిసెట్టి తాతాజీ, లంక శ్రీను, రెడ్డి సత్యనారాయణ, కెవిఆర్ కేటరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పెందుర్తి: పెందుర్తి టిడిపి కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, జీవీఎంసీ టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు, నాయకులు నాయకులు సబ్బవరపు రాజు, కరక దేముడు, రెడ్డి నారాయణరావు, అవగడ్డ అప్పలనాయుడు, శ్రీను యాదవ్, వేగి పరమేశ్వరరావు, శరగడం బుజ్జి పాల్గొన్నారు.

ఆరిలోవ : పెదగదిలి కూడలి వద్ద లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. 9, 10, 11, 12, 13 వార్డుల టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరై కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, నాయకులు బుడుమూరు గోవిందు, ఒమ్మి అప్పలరాజు, మద్దిల రాజశేఖర్, ఒమ్మి పోలారావు, ముగడ రాజారావు, మూది అప్పారావు, ఏడువాక సన్యాసిరావు, బాదరు బాలరాజు, బాలస్వామి, పేపర్ నాయుడు, గోపాల్ పాల్గొన్నారు.

పెదగదిలి కూడలిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

సింహాచలం: లోకేష్ జన్మదినం సందర్భంగా 98 వార్డు పరిధిలోని తొలి పావంచ వద్ద తెలుగు మహిళ అధ్యక్షులు వంగలపూడి అనిత కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు జరిపారు.

అనకాపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 40 కిలోల కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆడారి మంజు, కొణతాల రత్న కుమారి, సంకుల రమణమ్మ పార్టీ నాయకులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో భీముని గుమ్మం అంబేద్కర్ విగ్రహం వద్ద పేదలకు దుప్పట్లు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. రింగ్ రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. టిడిపి నాయకులు సబ్బవరపు గణేష్, మళ్ల సురేంద్ర పాల్గొన్నారు.

దేవరాపల్లి : టిడిపి మాడుగుల నియోజకవర్గం ఇన్‌ఛార్జి పివిజి కుమార్, నాయకులు పైలా ప్రసాదరావు ఆధ్వర్యాన మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. నాయకులు పోతల పాత్రునాయుడు, పి.సత్యవతి, చల్లా నానాజీ పాల్గొన్నారు.

మండలంలోని కాశీపురంలో టిడిపి నాయకులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, శెరకాన సూర్యనారాయణ, సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

కె.కోటపాడు : టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు, పివిజి కుమార్‌తో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు రొంగలి మహేష్, పూడి శ్రీనివాసరావు, యడ్ల రమేష్, బత్తి వెంకటరమణ, కశిరెడ్డి అప్పలనాయుడు, సబ్బవరపు రామునాయుడు పాల్గొన్నారు.

పరవాడ : పరవాడ సంతబయలు వద్ద మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పల నాయుడు ఆధ్వర్యాన కేక్ కటింగ్, అన్న ప్రసాద వితరణ చేశారు. పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. మాజీ జెడ్పీటీసీ పైల జగన్నాథరావు, 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు పాల్గొన్నారు. మండలంలోని రావాడ పంచాయితీ శివారు శృంగారపాడులో యువతకు టిడిపి మండల అధ్యక్షులు వియ్యపు చిన్నా క్రికెట్ బ్యాట్, వాలీ బాల్ కిట్ పంపిణీ చేశారు. కారుకొండ నరేశ్, మేడిశెట్టి పృథ్వీ పాల్గొన్నారు.

నర్సీపట్నంటౌన్:తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు పెద్దబొడ్డేపల్లిలోని నిరాశ్రయ వసతి గృహంలో మాజీ వార్డు సభ్యుడు, జిల్లా తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షుడు ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పేదలకు పళ్ళు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఈ నెల 27 నుంచి చేపట్టే లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి నాని, శేఖర్ పాల్గొన్నారు.

నక్కపల్లి:నక్కపల్లిలో లోకేష్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, నాయకులు కొప్పిశెట్టి బుజ్జి, కొప్పిశెట్టి జగదీశ్వరరావు, మీగడ సత్తిబాబు, వైబోయిన రమణ, లోవరాజు ప్రగడ వీరబాబు, రాము, రమేష్ పాల్గొన్నారు.

రావికమతం:మండల కేంద్రంలో లోకేష్ పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రాజానకొండ నాయుడు, స్థానిక సర్పంచ్ గెంజి మొదనాయుడులు కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో చినపాచిల సర్పంచు శంకర్రావు, మరుపాక ఎంపీటీసీ సూర్యనారాయణ పాల్గొన్నారు.

డ్రైవర్లకు కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకోవాలి

ప్రజాశక్తి -గాజువాక : డ్రైవర్లు ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు చేయించుకోవాలని సౌత్ ఎసిపి త్రినాధ్ సూచించారు. బిపిసి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్లో సంస్థ ఆధ్వర్యాన శీలానగర్‌లోని అనురాధ పెట్రోల్ బంకు వద్ద డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. 110 మందికి తనిఖీచేశారు. అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ, ఆరోగ్యం పట్ల డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిపిసి ప్రతినిధులు, గ్లోసంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం

ప్రజాశక్తి-సీతమ్మధార : క్రీడాకారులు ఉన్నత శిఖరాలకు ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఒంగోలులో జరిగిన బాక్సింగ్ క్రీడా పోటీల్లో ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ తరుపున ఆడి మూడు బంగారు పతకాలు సాధించిన విజయనగరం జిల్లా బాక్సింగ్ క్రీడాకారులకు సోమవారం సీతమ్మధారలోని తన కార్యాలయంలో బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాయల సూరారెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి -ములగాడ : జివిఎంసి 40వ వార్డు పరిధి ఎకెసి కాలనీకి చెందిన జెర్రిపోతుల అప్పలనాయుడు (అప్పలశెట్టి) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు సోమవారం వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు వైఎస్ఆర్ బీమా సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైఎస్ఆర్ బీమా తక్షణ సహాయం కింద రూ.10 వేలు అందజేసామని, మిగిలిన రూ.90 వేలు నామినీ బ్యాంకు అకౌంటులో నేరుగా జమవుతాయని తెలిపారు. మృతుడు వైసిపి సోషల్ మీడియా విభాగంలో క్రియాశీలక పాత్ర పోషించి పార్టీ బలోపేతానికి కృషి చేసాడని తెలిపారు. అప్పలశెట్టి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని, త్వరలో పార్టీ తరపున తగిన సహాయాన్ని అందజేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ సెక్రెటరీ రాజాబాబు, స్థానిక వైసిపి నాయకులు, వరపల మహేష్, అన్నెపు సూర్యనారాయణ, శరగడం హరీష్, సాడి కామేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కాలపరిమితి పొడిగింపుపై హర్షం

ప్రజాశక్తి -తగరపువలస : రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కాలపరిమితిని రాష్ట్ర ప్రభుత్వం మరో పదేళ్ల పొడిగించడంపై వైసిపి నాయకులు, మాజీ కౌన్సిలర్ జివి.రమణ హర్షం వెలిబుచ్చారు. ఈ మేరకు జివిఎంసి ఒకటో వార్డు సంతపేటలో సోమవారం దళితుల సమావేశమై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సున్నపు బట్టీల స్థలంలో పట్టాలివ్వాలని వినతి

ప్రజాశక్తి-పద్మనాభం : సున్నపు బట్టీల స్థలంలో పట్టాలివ్వాలని కోరుతూ తహశీల్దార్‌కు మండలంలోని బాందేవపురం గ్రామానికి చెందిన సుమారు 30 మంది దళిత కుటుంబాలు వినతిపత్రం అందించాయి. సర్వే నెంబర్ 75 నుంచి 81 వరకు ఉన్న భూమిని మినహాయించి మిగిలిన ప్రభుత్వ భూమిని నిజమైన నిరుపేదలకు ఇవ్వాలని కోరారు. ఈ భూమిలో పూర్వం నుంచి సున్నపు బట్టీలు ఏర్పాటుచేసుకొని జీవనోపాధి పొందేవారమని వివరించారు.

కుసుమాదేవి ప్రతిభ

కుసుమాదేవి

ప్రజాశక్తి-పద్మనాభం : విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి శాఫ్ లీగ్ షూటింగ్ బాల్ పోటీలో పద్మనాభంలోని కస్తూరిబా పాఠశాల 7వ తరగతి విద్యార్థిని కె.కుసుమాదేవి రెండో స్థానం సాధించినట్లు ప్రత్యేకాధికారి కె.గ్రేస్‌లిల్లీ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినితోపాటు పాఠశాల పిఇటి బండారు దేవికి అభినందనలు తెలిపారు.

స్టీల్‌ప్లాంట్ జోలికొస్తే తరిమికొడతాం

ప్రజాశక్తి-యంత్రాంగం

విశాఖ స్టీల్‌ప్లాంట్ జోలికొస్తే తరిమికొడతామని సిపిఐ నాయకులు హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం ఈ నెల 30న చేపట్టే ఉక్కు ప్రజా గర్జనను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యాన సోమవారం పలు కార్యక్రమాలు చేపట్టారు.

పెందుర్తి : పెందుర్తి కూడలిలో సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు ఆధ్వర్యాన సంఘీభావ దీక్ష చేపట్టారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన దీక్షలో టిడిపి, సిపిఎం, సిపిఐ ఎంఎల్ (ఎన్‌డి), కాంగ్రెస్ తదితర పార్టీల నేతలు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా టిడిపి మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, సిపిఎం పెందుర్తి జోన్ కార్యదర్శి బి.రమణి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, సిపిఐ ఎం ఎల్ ఎన్ డి నాయకులు కె నిర్మల తదితరులు మాట్లాడారు. ఈ దీక్షలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.విమల, ఎస్‌కె రెహమాన్, కె.సత్యనారాయణ, వై.రాంబాబు, ఆసిరినాయుడు, సిపిఎం నాయకులు సూర్య ప్రకాష్, సిపిఐ ఎం ఎల్ ఎన్ డి నాయకులు యు.ఇందిర, వెంకటలక్ష్మి, రూప, జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్‌లీడర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు, నాయకులు రెడ్డి నారాయణరావు, వేగి పరమేశ్వరరావు, యువజన కాంగ్రెస్ కార్యదర్శి షేక్ షఫీ ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

గాజువాక : ఉక్కు పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని సిపిఐ నాయకులు అభిప్రాయపడ్డారు. సిపిఐ చిన గంట్యాడ శాఖ సమావేశం సోమవారం చైతన్య నగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఎజె.స్టాలిన్ మాట్లాడుతూ, విశాఖ ఉక్కు కర్మాగారం ప్రజల సంపద అని, దీనిని అమ్మే హక్కు కేంద్ర ప్రభుత్వానికి లేదని పేర్కొనానరు. ప్రాణత్యాగాలతో ఏర్పాటైన ఉక్కు కర్మాగారాన్ని నరేంద్రమోడీ కార్పొరేట్లకు కట్టబెడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జి.ఆనంద్, కసిరెడ్డి సత్యనారాయణ, అప్పారి విష్ణుమూర్తి, ఎ.దానయ్య, కెవి.కుమారి, పద్మ, అప్పారి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చోడవరం : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమానికి సంఘీభావంగా సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం సంఘీభావ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తలపెట్టిన స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపాలని కోరుతూ ఈ నెల 30న మహాగర్జన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరూ ఒక్కటే పోరాటం చేస్తే తప్పకుండా ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రెడ్డిపల్లి అప్పలరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెందుర్తిలో జరిగిన సంఘీభావ దీక్షలో సిపిఐ, సిపిఎం, టిడిపి నాయకులు

ఎమ్మెల్యే గణబాబు దృష్టికి మల్కాపురం సమస్యలు

ఎమ్మెల్యే గణబాబుతో చర్చలు జరుపుతున్న గ్రామ కమిటీ సభ్యులు

ప్రజాశక్తి -ములగాడ : మల్కాపురం గ్రామ సమస్యలను ఎమ్మెల్యే గణబాబు దృష్టికి గ్రామ కమిటీ సభ్యులు తీసుకెళ్లారు. సమస్యలపై సోమవారం చర్చలు జరిపారు. ముందుగా మల్కాపురం ప్రకాష్‌నగర్ ఏడుగుడుల ఆలయంలో దేవతలను ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మల్కాపురం గ్రామ కమిటీ సభ్యులతో చర్చలు జరిపారు. మరిడిమాంబ కల్యాణమండపాన్ని ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని, బజారు స్థలంలో హెచ్‌పిసిఎల్ సౌజన్యంతో శ్లాబ్ వేయాలని, మల్కాపురం, ప్రకాష్‌నగర్ మధ్య స్థలములో స్టేడియం, కల్యాణ మండపం, పార్కులు అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేను గ్రామ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో బోగవిల్లి నాగభూషణం, ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు సత్యాల మహేష్, అధ్యక్షులు ముప్పిడి గిరి, కార్య నిర్వహణ అధ్యక్షులు ఉరుకుటి బాబూరావు, ప్రధాన, సహాయ కార్యదర్శులు పట్నాల దేవుడు, నీలాతి రాజు, క్రరి దుర్గారావు, పట్నాల పెంటారావు, భోగవిల్లి వెంకట్రావు, 61వ వార్డు టిడిపి అధ్యక్షులు మజ్జి సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

5న యువభేరి బహిరంగ సభ

ప్రజాశక్తి -మాధవధార : అక్కయ్యపాలెంలోని 80 అడుగుల రోడ్డులో ఫిబ్రవరి 5వ తేదీన యువభేరి బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఉత్తరాంధ్ర బిసి కన్వీనర్ డాక్టర్ సనపల లక్ష్మీనరసింహ తెలిపారు. ఉత్తర నియోజకవర్గంలోని 17 వార్డుల్లో ఉన్న అధ్యక్ష కార్యదర్శులతో మాధవధార ఉడా కాలనీ తోటలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వార్డుల్లో ఉన్న సమస్యలపై పాదయాత్ర చేపట్టానని తెలిపారు. సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ప్రజలందరూ యువభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనరసింహా

కాశీ విశ్వేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట

విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు

ప్రజాశక్తి- ములగాడ : జివిఎంసి 62వ వార్డు పరిధి గుడివాడ అప్పన్న కాలనీ ప్రాంతంలోని శిరిడి సాయిబాబా జ్ఞాన మందిరంలో ఆలయ ధర్మకర్తలు మజ్జి మాలినాయుడు ఆధ్వర్యాన నూతనంగా నిర్మించిన అన్నపూర్ణేశ్వరి సహిత కాశీ విశ్వేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట సోమవారం చేపట్టారు. ఎమ్మెల్యే గణబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం 2000 మందికి అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గల్లా చిన్న, 61వార్డు టిడిపి ప్రెసిడెంట్ మజ్జి సోమేష్, నీలాపు జోగి, డొప్ప సన్యాసిరావు, చంద్రశేఖర్, గంగరాజు పాల్గొన్నారు.

25న జాబ్ మేళా

ప్రజాశక్తి- కంచరపాలెం : జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం మోడల్ కెరీర్ సెంటర్‌లో ఈ నెల 25న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి (క్రరికల్) సిహెచ్ సుబ్బిరెడ్డి తెలిపారు. సినర్జిస్ కాస్టింగ్, వరుణ్ మోటార్స్, లక్ష్మీ కియా మోటార్స్, లక్ష్మి హుండాయ్ మోటార్స్, మ్యాంగో మోటార్స్, హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్ కంపెనీలలో 221 ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రెయినీ, పెయింటర్ టెక్నీషియన్, సేల్స్ కన్సల్టెంట్, టెలికాలర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, క్యాషియర్, ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లమో, ఏదైనా డిగ్రీ, పీజీ లలో ఉత్తీర్ణత సాధించి 18-35 ఏళ్ల వయస్సు కలిగిన పురుష, మహిళా అభ్యర్థులు అర్హులని వివరించారు. ఆయా ఉద్యోగాలను బట్టి నెలకు రూ.13,500 నుంచి రూ.25,000 వరకు జీతం ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ncs.gov.in వెబ్‌సైట్‌లో తమ వివరాలను నమోదు చేసుకుని జాబ్ మేళాకు హాజరు కావాలని కోరారు.

పెన్షనర్ల డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి -మాధవధార : హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన డైరీని అసోసియేషన్ చైర్మన్ సనపల బంగారురాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు మాట్లాడుతూ, ఈ నెల 29వ తేదీన మాధవధార తోటలో అసోసియేషన్ సభ్యుల వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులతో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి పి.ప్రకాశరావు, కె.గణేష్, ఎ.నారాయణరావు, ఎం.ఎల్లయ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు, స్టిక్కర్ల తొలగింపు

ప్రజాశక్తి -కంచరపాలెం : మర్రిపాలెం, కంచరపాలెం, ఊర్వశి జంక్షన్, మురళీనగర్, 104 ఏరియా ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన అనధికారిక ఫ్లెక్సీలు, స్టిక్కర్లను జివిఎంసి సిబ్బంది సోమవారం తొలగించారు. మార్చి 27, 28 తేదీల్లో జరగనున్న సమ్మిట్ నేపథ్యంలో జివిఎంసి మేయర్, కమిషనర్ ఆదేశాల మేరకు జోన్-5లోని ఫ్లెక్సీలు స్టిక్కర్లు తొలగించారు. ఈ కార్యక్రమంలో జోన్ 5 టౌన్ ప్లానింగ్ సిబ్బంది గుమ్మడి శీను, కెవిజి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవాన్ని విజయవంతం చేయాలి : కలెక్టర్ రవి

ప్రజాశక్తి -అనకాపల్లి : ఈనెల 26న జరగనున్న గణతంత్ర దినోత్సవాన్ని అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ రవి పఠాన్ శెట్టి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన శకటాలు, స్టాల్స్ ప్రజలకు వివరించాలని సూచించారు సిబ్బంది క్రమశిక్షణతో వ్యవహరించాలన్నారు. గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 26 నుంచి ప్లాస్టిక్ బ్యానర్లను ప్రభుత్వం నిషేధిస్తూ ఆదేశించిందని, అధికారులు ప్లాస్టిక్ బ్యానర్లు ముద్రించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గ్రానైట్ బ్లాస్టింగ్ నుంచి రైతులను కాపాడాలని వినతి

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలంలోని గంటి కొర్లాం, బట్లోవ రెవెన్యూ గ్రామాలకు అనుకొని ఉన్న ఊరలోవ కొండలో గ్రానైట్ బ్లాస్టింగ్ కార్యకలాపాలు నిలిపివేసి రైతులను ఆదుకోవాలని మాజీ సర్పంచ్ ఎస్.నాయుడుబాబు, సిహెచ్ శ్రీనివాసరావు, ఎం సత్యనారాయణ సోమవారం జిల్లా కలెక్టర్‌కు, మైనింగ్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేనెంబర్ 55ను ఆనుకొని ఉన్న సదరు భూమిని తాతల దగ్గర నుండి నమ్ముకుని జీవిస్తున్నామని తెలిపారు. మా భూములకు అనుకొని ఉన్న కొండని ఎ.రామచంద్రరావు, ఎ.సాయివెంకటేశ్వరరావుకు మైన్స్ ఎడి లైసెన్స్ ఇచ్చారని తెలిపారు. క్రిస్టల్ మైనింగ్ కంపెనీ ఓనర్ అజయ్ అనే వ్యక్తికి దీనిని లీజుకు ఇచ్చారని చెప్పారు. సదరు వ్యక్తి కొండల్లో బాంబులు పెట్టి బ్లాస్టింగులు చేయడంతో సర్వేనెంబర్ 42/2లో మొత్తం 1500 సెంట్లు భూమిలో రాళ్ళ చిప్స్ వచ్చి వ్యవసాయ భూములు పూర్తిగా నాశనం అవుతున్నాయని తెలిపారు. దీనిపై అధికారులు జోక్యం చేసుకొని మైనింగ్ పనులను నిలుపుదల చేసి ప్రజలను, రైతులను ఆదుకోవాలని వారు కోరారు.

గాంధీ మార్కెట్ కార్మిక సంఘం ఎన్నిక

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి గాంధీ మార్కెట్ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగింది. అధ్యక్షులుగా పొలిమేర శివ అప్పారావు (మణి), కార్యదర్శిగా బుద్ద రాము, కోశాధికారిగా పొలిమేర వెంకట అప్పారావు, ఉపాధ్యక్షులుగా కాండ్రేగుల నూక అప్పారావు, సహాయ కార్యదర్శిగా గొర్లి కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గరిక వెంకటరావు, విల్లూరి రమణ బాబు, కొణతాల త్రినాధ్ పర్యవేక్షణలో ఎన్నికలు జరిగాయి.

సైకిళ్లు, కుట్టు మిషన్ల పంపిణీ

ప్రజాశక్తి - పరవాడ : యుటిలిటీ పవర్ టెక్ లిమిటెడ్ (యుపిఎల్), సింహాద్రి ఎన్‌టిపిసి సిఎస్ఆర్ నిధులతో విద్యార్థినులకు సైకిళ్లు, డ్వాక్రా మహిళలకు కుట్టు మిషన్లు సోమవారం పంపిణీ చేశారు. పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు అధ్యక్షతన స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి పైలా వెంకట పద్మలక్ష్మి శ్రీనివాస్ చేతులు మీదుగా అందజేశారు. రూ.4 లక్షలు వెచ్చించి 9వ తరగతి విద్యార్థినులకు 20 సైకిళ్లు, డ్వాక్రా మహిళలకు 16 కుట్టు మమిషన్ల సమకూర్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పైల అప్పలనాయుడు, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, యుపిఎల్ ఆర్ఎమ్ అరుణ్ ప్రమానిక్, ఫైనాన్స్ హెడ్ అనంత్ షా, హెచ్ఆర్ అనిల్ కుమార్ సాహు, సి అండ్ ఎం బిశ్వాస్, వార్డు మెంబర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

స్వయం శక్తితో ముందుకు సాగాలి

ప్రజాశక్తి-అచ్యుతాపురం : స్వయం శక్తితో మహిళలు ముందుకు సాగాలని నాబార్డ్ సిజిఎం ఎంఆర్ గోపాల్ పిలుపునిచ్చారు. మండలంలోని తిమ్మరాజుపేట గ్రామంలో నాబార్డ్ సహాయంతో ఎన్‌వైఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు పాల ఉత్పత్తులపై శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ముందుగా పాల ఉత్పత్తులు తయారు చేస్తున్న మహిళలతో ఆయన మాట్లాడారు. అనంతరం ఆయన చేతుల మీదుగా ముందుగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు స్వయం శక్తితో ఆర్థికంగా రాణించాలని ఉద్దేశంతో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను నాబార్డు ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిడిఎం శ్రీనివాసరావు, అనకాపల్లి కరూర్ వైశ్య బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, మునగపాక ఎంపిపి మళ్ల జయలక్ష్మి, జనమిత్ర మ్యాక్స్ సీఈవో కె రమేష్ బాబు, కరణం కాంతమ్మ , జన మిత్రా మేనేజర్ ఐఆర్‌వి అప్పారావు, దిమ్మల జగ్గారావు పాల్గొన్నారు.

ఏటికొప్పాక సుగర్స్ కార్మికుల

బకాయి జీతాలు చెల్లించాలని ధర్నా

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న కార్మిక, రైతు నాయకులు

ప్రజాశక్తి- అనకాపల్లి

జిల్లాలోని ఏటికొప్పాక సుగర్ ఫ్యాక్టరీ గత నాలుగేళ్లగా కార్మికులకు బకాయి పడ్డ జీతాలు రూ.8 కోట్లు తక్షణమే చెల్లించాలని కోరుతూ స్థానిక కలెక్టరేట్ ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు గుండుబోగుల గోవిందరావు, కరెడ్ల సత్యనారాయణ మాట్లాడుతూ నాలుగేళ్లగా జీతాలు అందక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్ళగా ఫ్యాక్టరీ మూతపడడంతో కార్మికులు ఉపాధి లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. తక్షణమే కలెక్టర్ సానుకూలంగా స్పందించి బకాయి జీతాలు చెల్లించాలని, ఫ్యాక్టరీని తెరిపించి క్రషింగ్ నిర్వహించాలని, రైతులను చెరకు పండించేందుకు ప్రోత్సహించాలని కోరారు. దీనిపై కలెక్టర్ రవి పఠాన్ శెట్టి స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి కార్మికుల సమస్యలను తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, యూనియన్ నాయకులు కోరిబిల్లి రమణ, అల్లు నారాయణమూర్తి, పి.వెంకన్న, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం సత్యనారాయణ, సిఐటియు జిల్లా నాయకులు గనిశెట్టి సత్యనారాయణ, వివి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నాటుసారా తయారీ మానేసిన వారికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం చెక్కు అందజేస్తున్న కలెక్టర్, జెసి, ఎస్‌పి

ప్రజాశక్తి-అనకాపల్లి

నాటు సారాను అరికట్టేందుకు నాటు సారా తయారీ, విక్రయాన్ని వదులుకున్న వారికి పరివర్తన పథకం రెండులో భాగంగా ప్రత్యామ్నాయ ఉపాధి కల్పనకు ఆర్థిక సహాయాన్ని కలెక్టర్ రవి పఠాన్ శెట్టి చేతుల మీదుగా సోమవారం అందజేశారు. జిల్లాలోని 67 మంది ఎస్‌హెచ్‌జి సభ్యులకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా రూ.31.50 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకంలో అక్రమంగా నాటు సారా తయారీని అరికట్టేందుకు పోలీస్ శాఖ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సహకారంతో పనిచేస్తుందని చెప్పారు. ఎస్పీ గౌతమి శాలి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఉపాధి లేక అక్రమంగా నాటు సారా వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. సంఘంలో మంచి నడవడికతో గౌరవం వచ్చేలా మారిన వారికి వారి అభిరుచిను బట్టి స్వయం ఉపాధికి అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెసి కల్పనా కుమారి, అడిషనల్ ఎస్పీ బి విజయభాస్కర్, డిఆర్‌డిఎ పిడి లక్ష్మీపతి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, డిఆర్‌డిఎ ఏపీవోలు పాల్గొన్నారు.

చేతి వృత్తిదారుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కె.కోటపాడు : విజయవాడలో ఈనెల 30వ తేదీన జరగనున్న చేతి వృత్తిదారుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ ఎర్ర దేవుడు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం చేతి వృత్తిదారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వృత్తిదారుని కుటుంబానికి రూ.25వేలు ఆర్థిక సాయం అందించాలని, 200 యూనిట్ల విద్యుత్తు ఉచితంగా ఇవ్వాలని కోరారు. ప్రమాదంలో మరణించిన వృత్తిదారుని కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, వృత్తిదారుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని, కులగణన చేపట్టి వృత్తిదారుల జనాభా ప్రాతిపదికన నిధులు ఇవ్వాలని, మత్స్యకారుల జీవితం నాశనం చేసే జీవో 217ను రద్దు చేయాలని, చేతి వృత్తులపై జిఎస్‌టి పూర్తిగా రద్దు చేయాలని, జీవో నెంబర్ 27 ప్రకారం అన్ని విభాగాల్లో ఖాళీగా ఉన్న దోబీ పోస్టులను భర్తీ చేయాలని, గొర్రెలు మేకలకు ఏడాదికి నాలుగు సార్లు డి వార్మింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటి సాధన కొరకు జరుగు రాష్ట్ర సదస్సులో వృత్తిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నల్లమారమ్మను దర్శించుకున్న రత్నాకర్ దంపతులు

ప్రజాశక్తి -కశింకోట : మండలంలోని అచ్యుతాపురంలో శ్రీనల్లమారమ్మ అమ్మవారి పండగ మహోత్సవం సందర్భంగా వైసిపి అనకాపల్లి పార్లమెంటరీ పార్టీ పరిశీలకులు దాడి రత్నాకర్ అచ్యుత దంపతులు సోమవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు వారికి సాదర స్వాగతం పలికి, దర్శనం అనంతరం సాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని తుమ్మపాల గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పనులను వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు ప్రారంభించారు. తుమ్మపాల వీధి కోనాం దగ్గర నుంచి నడిం కాలువ వరకు జరిగే ఈ పనుల్లో సుమారు 200 మంది కార్మికులు పాల్గొన్నారు. ఈ కాలువల లోతు తవ్వడంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మొగసాల లక్ష్మీ వెంకట్, అన్నపూర్ణ బ్యాంకు చైర్మన్ పిడి గాంధీ, ఎంపిటిసీ సభ్యులు పంచదారల కన్నారావు, పన్నీరు వెంకటలక్ష్మి చంటి, వార్డు మెంబర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నేడు పెదనందిపల్లి సత్యనారాయణమూర్తి తీర్థం

ప్రజాశక్తి-దేవరాపల్లి : ఉత్తరాంధ్రలోని ప్రసిద్ధి చెందిన మండలంలోని పెదనందిపల్లి విజయ వెంకట సత్యనారాయణమూర్తి స్వామి తీర్థ మహోత్సవం మంగళవారం జరగనుంది. ఈ ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఉత్సవ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. మధ్యాహ్నం గ్రామంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

రామభద్రరావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

రామభద్రరావు సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : ఇటీవల అమెరికాలో మృతి చెందిన ప్రవాస భారతీయుడు కర్రి రామభద్రరావు సేవలు సమాజానికి ఆదర్శనీయమని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు అన్నారు. మండలంలోని తిమ్మరాజుపేట గ్రామంలో సోమవారం రామభద్రరావు చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ అమెరికాలో ఉన్నతమైన ఉద్యోగం చేస్తూ, తన స్వగ్రామం తిమ్మరాజుపేటలో తన సొంత నిధులతో పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. గ్రామ సర్పంచ్ సరగడం భాగ్యలక్ష్మి బాపు నాయుడు మాట్లాడుతూ రామభద్రరావు అకాల మృతి గ్రామానికి తీరని లోటన్నారు. పిఎసిఎస్ సిఇఒ ఐఎస్ మహేశ్వరరావు మాట్లాడుతూ తిమ్మరాజుపేట ఉద్యోగుల అసోసియేషన్‌లో ముఖ్య పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరగడం నారాయణమూర్తి, కర్రి ఆదిబాబు, ఎల్లపు గోవింద, కర్రి వీరినాయుడు, కన్నబాబు, అప్పాజీ, ఎస్ సూరిబాబు, కర్రి నాగేశ్వరరావు, కె.భాస్కరరావు, స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల సంఘం ప్రతినిధి భీశెట్టి కన్నబాబు, మహిళలు, వృద్ధులు, యువకులు పాల్గొన్నారు.

24న జాబ్ మేళా

ప్రజాశక్తి- అనకాపల్లి : మండలంలోని రేబాక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 24న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి చాముండేశ్వరరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, సీడ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా యోకోహామా కంపెనీ ఈ నియామకాలను చేపడుతుందని పేర్కొన్నారు. డిప్లమో, బిఎస్సి చదివిన యువకులు అర్హులని, ఎత్తు ఐదు అడుగుల మూడు అంగుళాలు ఉండాలని సూచించారు. ఇతర వివరాలకు 8247505171, 7036363272 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

రక్తహీనతపై అవగాహన

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : రక్తహీనతను ముందుగానే గుర్తించి తగిన వైద్యం అందించడం ద్వారా ఆశాజనకమైన ఆరోగ్యాన్ని పొందవచ్చునని స్థానిక సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు అన్నారు. మండలంలోని వాడ్రాపల్లి గ్రామంలో స్వాభిమాన్ పైలెట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రక్తహీనత నివారణకు సూచనలు, సలహాలను స్థానిక ఏఎన్ఎం తెలియజేశారు. అనంతరం మహిళలకు రక్త పరీక్షలు నిర్వహించి రక్తం ఎంత శాతం ఉందో వివరించి వారిలో తక్కువగా ఉన్న వారిని గుర్తించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి, డ్వాక్రా మహిళలు, డ్వాక్రా సిఎలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-సబ్బవరం : వైసిపి ప్రభుత్వ హయాంలో పెందుర్తి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యమని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. సబ్బవరం పంచాయితీ శివారు పెద నాయుడుపాలెంలో సోమవారం నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో బండారు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. తమ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను ఎందుకు నిలిపి వేశారని ప్రశ్నించారు. నారా లోకేష్ తలపెట్టిన యువగళం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పల నాయుడు, నాయకులు గండి రవి కుమార్, మిడతాడ మహాలక్ష్మి నాయుడు, గండి ముత్యాల నాయుడు, గండి దేముడు,కోటాన అప్పారావు, భరణికాన బాబురావు, రెడ్డి దేముడుబాబు, పోతల కనక రాజు, కెవి. సత్యనారాయణ, పల్లా తాతారావు, అక్కుబాబు, దాడి కన్నం నాయుడు పాల్గొన్నారు.

జగన్ హయాంలో అభివృద్ధి

ప్రజాశక్తి- కశింకోట : వైసిపి పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎంపిపి కలగా లక్ష్మి అన్నారు. మండలంలోని ఉగ్గిన పాలెం గ్రామంలో నూతన పంచాయతీ భవనానికి ద్వారభందం సోమవారం ఏర్పాటు చేశారు. ద్వారబంధం పూజ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కలగా గున్నయ్యనాయుడు, ఉపసర్పంచ్ లక్కరాజు గోవిందరావు, గాలి శ్రీనివాసరావు, గూటాల తులసీరావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అదనపు ట్రాన్స్‌ఫార్మర్ మంజూరుకు వినతి

ప్రజాశక్తి- చోడవరం : మండలంలోని దుడ్డుపాలెం గ్రామంలో సర్వేనెంబర్-205లోని డి-పట్టా భూములు సాగు చేస్తున్న రైతుల మోటార్లకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయాలని కోరుతూ, రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహన్‌రావు మాట్లాడుతూ నాలుగేళ్లుగా కేవలం ఒకే ట్రాన్స్‌ఫార్మర్‌పై 21 విద్యుత్ కనెక్షన్లు ఆధారపడి ఉండటంతో పదే పదే ఫ్యూజులు పోయి మోటార్లు కాలిపోతున్నాయని, రైతులకు తీవ్ర నష్టాలు వస్తున్నాయని తెలిపారు. తక్షణమే సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టి రైతులకు న్యాయం చేయాలని కోరారు. గ్రామ రైతులు గుమ్మడి పైడిరాజు, పైలా గంగరాజు, నారిపిన్ని యోగేష్ పాల్గొన్నారు.

'నేతన్న నేస్తం'తో ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : నేతన్న నేస్తం పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు రూ.24 వేలు ఆర్థిక సహాయం అందిస్తుందని వైసిపి చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి తెలిపారు. మండలంలోని దుప్పితూరులో ఉన్న శ్రీభద్రవతి చేనేత సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం కార్యాలయాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ముందుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి లాలం రాంబాబు, వైసిపి నాయకులు కోన బుజ్జి, దేశంశెట్టి శంకర్రావు, సంఘం నాయకులు మాడెం నూక రత్నం, సూర్య అప్పారావు, పంచుమర్తి లక్ష్మీ భీమేష్, పప్పు రాజారావు, కొప్పల రామ్ కుమార్, తేలు ఈశ్వరరావు, ఎస్ జువ్వలా నాయుడు, ఒడిసెల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉచితంగా కంటి పరీక్షలు

ప్రజాశక్తి- అనకాపల్లి : రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా స్థానిక ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయం వద్ద ఉచిత నేత్ర పరీక్షలు సోమవారం నిర్వహించారు. అనకాపల్లి నేత్రాలయ కంటి ఆసుపత్రి సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో 72 మందికి పరీక్షలు చేశారు. వారిలో ఆరుగురికి కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. మిగిలిన వారికి కంటి చుక్కలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఎం వీర్రాజు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ప్రకాష్, మురళీకృష్ణ, రాజన్న, శివరాం గోపాల్, శిరీష, కాశీ విశ్వనాథ్ పాల్గొన్నారు. రోడ్డు భద్రత నియమాలపై అనకాపల్లి, ఎలమంచిలి, పరవాడ, అచ్యుతాపురం, నర్సీపట్నం, చోడవరం, పాయకరావుపేటలో టాక్సీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు.

మొక్కల నాటివేత

ప్రజాశక్తి-యలమంచిలి రూరల్ : యలమంచిలి పట్టణ ప్రాంతంలో స్థానిక ఎమ్మెల్యే కన్నబాబు రాజు సోమవారం మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్టు నరికివేత వల్ల సమతుల్యత లోపించి కాలుష్యం ఏర్పడి మానవాళికి నష్టం వాటిల్లుతుందని చెప్పారు. అందువల్ల ప్రతి ఒక్కరూ జన నివాస ప్రాంతాలలో, పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల వద్ద మొక్కలు నాటాలని కోరారు. అనంతరం స్థానిక వైసీపీ కార్యాలయంలో శ్రీశోభకృత నామ సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ, మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, ఎంపిపి బొద్దేపు గోవిందు, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్తా, వైసిపి నాయకులు బొద్దపు యర్రయ్య దొర పాల్గొన్నారు.

మూల విరాట్‌కు క్షీరాభిషేకం

ప్రజాశక్తి-అనకాపల్లి : పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా మూల విరాట్‌కు సోమవారం పంచామృతాభిషేకాలు, పాలాభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ మండపంలో 102 వెండి ప్రమిదలతో దీపారాధన నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బిల్లపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుప్రోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మండల సచివాలయాల కన్వీనర్‌గా సన్యాసిరావు

ప్రజాశక్తి - పరవాడ : గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు పరవాడ మండల కన్వీనర్‌గా వెన్నలపాలెం గ్రామానికి చెందిన వెన్నల సన్యాసిరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఉత్తర్వులు జారీ చేసినట్లు సన్యాసిరావు సోమవారం తెలిపారు. తనను నమ్మి ఈ పదవిని ఇచ్చినందుకు మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు, జిల్లా అధ్యక్షులు కరణం ధర్మశ్రీ, ఎంపీ బివి.సత్యవతి, ఎమ్మెల్యే అదీప్ రాజ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

నేతాజీకి ఘన నివాళి

నేతాజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎఎంఎఎల్ ప్రిన్సిపాల్

ప్రజాశక్తి-యంత్రాంగం

స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతిని సోమవారం జిల్లాలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తగరపువలస : స్థానిక సంగివలస అనిల్ నీరుకొండ ఇంజనీరింగ్ కళాశాలలో సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె రామకృష్ణ మాట్లాడుతూ, సుభాష్ చంద్ర బోస్ త్యాగాన్ని కొనియాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.సూర్యనారాయణ, కేర్‌టేకర్ కె.వేణుగోపాల్ పాల్గొన్నారు. జివిఎంసి ఒకటో వార్డు పరిధి బంగ్లా మెట్ట ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యాన, జివిఎంసి పిఎనెం ఉన్నత పాఠశాలలో హెచ్ఎం తిరుమల శ్రీదేవి ఆధ్వర్యాన, స్థానిక ప్రభుత్వ డైట్‌లో నేతాజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులరిపంచారు. ఆయా కార్యక్రమాల్లో ఆదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షులు కెవిఆర్.కృష్ణారావు, గౌరవాధ్యక్షులు గంటా నూకరాజు, డైట్ అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిరిపురం : బీచ్ రోడ్డులోని నేతాజీ విగ్రహానికి ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బమ్మిడి ప్రియాంక, అల్లిపిల్లి శశి, సత్తి లక్ష్మి, రౌతు రూప, మైలుపల్లి ఆనంద్, మిరియాల రఘువీర్ తదితులు పాల్గొన్నారు.

పద్మనాభం : పద్మనాభం పంచాయతీ పరిధిలోని ఇసుకలపాలెం అంగనవాడీకేంద్రంలో నేతాజీ చిత్రపటానికి రూపాకుల రవికుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపి వైద్య విభాగం, రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా విద్యార్థులకు పలకలు, పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో పి.విద్యామోహన్, బి.మహేశ్వరరావు, బి.రత్నాలు, యు.అప్పారావు, ఆర్.శ్రీనివాసరావు, పాలూరి కృష్ణారావు పాల్గొన్నారు.

కంచరపాలెం : కంచరపాలెం మెట్టు వద్ద ఉన్న నేతాజీ విగ్రహానికి ఉత్తర నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త కెకె.రాజు పూల మాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కటుమూరి సతీష్, కెవిఎన్ శశికళ, నాయకులు కాయిత వెంకటలక్ష్మీరత్నాకర్, గంగామహేష్, వై.సిద్దార్థ, ఎర్రంశెట్టి శ్రీను, సొంఢి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సింహాచలం: సింహాచలంలోని లైబ్రరీ వద్ద గ్రంథాలయాధికారి నరసింహ ఆధ్వర్యాన నేతాజీ జయంతిని నిర్వహించారు.

ఎంవిపి.కాలనీ : ఆర్‌కె.బీచ్‌లోని నేతాజీ విగ్రహానికి రాజ్యసభ సభ్యులు జివిఎల్.నరసింహారావు, విశాఖ బిజెపి అధ్యక్షుడు రవీంద్ర మేడపాటి పూలమాల వేసి నివాళులర్పించారు.

నక్కపల్లి : మండలంలోని చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి జనార్ధన్ నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేతాజీ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అప్పలరాజు, సిహెచ్ రాజు పాల్గొన్నారు .

అనకాపల్లి : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమం సోమవారం ఏఎంఎఎల్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ జి జయ బాబు నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నేతాజీ జీవిత విశేషాలను వివరించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గొప్ప ధైర్యాన్ని ప్రదర్శించారని కొనియాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం హరిబాబు, ఐక్యు ఏసి కోఆర్డినేటర్ టి నిరంజన్ కుమార్, కళాశాల సూపరింటెండెంట్ అనురాధ, డాక్టర్ సౌజన్య, మోహిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని తాళ్లపాలెం వద్ద రన్ వే హోటల్ వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. మాజీ సర్పంచ్ పొన్నగంటి అప్పారావు నేతాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు పెంచాడు గంగరాజు పాల్గొన్నారు

26న ట్రాక్టరు ర్యాలీని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన వాగ్దానాల అమలు, అన్ని పంటలకు గిట్టుబాటు ధర చట్టం తేవాలని, విద్యుత్తు ప్రైవేటీకరణ బిల్లు రద్దు చేయాలని కోరుతూ ఎఐకెఎస్‌సిసి పిలుపు మేరకు ఈనెల 26న నిర్వహిస్తున్న ట్రాక్టరు ర్యాలీని విజయవంతం చేయాలని రైతు, కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక దొడ్డి రామానాయుడు కార్మిక కర్షక నిలయంలో ర్యాలీ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.బాలకృష్ణ మాట్లాడుతూ రైతు ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రధాని మోడీ దేశాన్ని అధోగతి పాలు చేశారని విమర్శించారు. దేశ రక్షణ కోసం కార్మిక కర్షక ఐక్యతతో కార్మికులు రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు ఎం.అప్పలరాజు, కాళ్ల తేలయ్య బాబు, ఎం.సత్తిబాబు, సిఐటియు నాయకులు గనిశెట్టి సత్యనారాయణ, వివి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న అమ్మ ఛారిటబుల్ ట్రస్టు వైస్ చైర్మన్ అర్జున

'అమ్మ' ఆధ్వర్యాన కళ్లజోళ్ల పంపిణీ

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని వాడచీపురుపల్లి గ్రామంలోని సామాజిక భవనం వద్ద అమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన వృద్ధులకు, మహిళలకు సోమవారం కంటి అద్దాలు పంపిణీ చేశారు. డిసెంబర్ 8వ తేదీన అమ్మ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే వాడచీపురుపల్లిలో కంటి వైద్య శిబిరం నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేశారు. ఇలా కంటి శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి శంకర ఫౌండేషన్ సహకారంతో అమ్మ ఛారిటబుల్ ట్రస్టు వైస్ చైర్మన్ సింగంపల్లి అర్జున చేతులమీదుగా సోమవారం ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. కంటి అద్దాలు సక్రమంగా వినియోగించుకుని రోజు వారి కార్యక్రమాలు చేసుకోవాలని ఈ సందర్భంగా అర్జున సూచించారు. కంటి అద్దాలు పంపిణీపై వృద్ధులు, మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.

ప్రజలు చైతన్యవంతులు కావాలి

ప్రజాశక్తి-అచ్యుతాపురం

గ్రామ సమస్యలపై ప్రజలు చైతన్యవంతులు కావాలని ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు పిలుపునిచ్చారు. మండలంలోని భోగాపురం గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను, జాబితాలను ఎమ్మెల్యే చదివి వినిపించారు. ఈ సందర్భంగా వాలంటీర్లకు తన సొంత నిధులతో కొనుగోలు చేసిన వాటర్ ప్రూఫ్ బ్యాగులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ యు సుకుమార్ వర్మ, జెడ్పిటిసి లాలం రాంబాబు, వైసీపీ మండల శాఖ అధ్యక్షులు దేశం శెట్టి శంకర్రావు, పార్టీ నాయకుడు కోన బుజ్జి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు నర్మల్ కుమార్, ఎంపీటీసీ సభ్యుడు రాజాన పైడి భాస్కరరావు, లాలం పైడికొండ, ఎస్సై సన్యాసినాయుడు పాల్గొన్నారు.

అనకాపల్లి : మండలంలోని అక్కిరెడ్డిపాలెం పంచాయతీ మెట్ట మీద కాలనీలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ నిర్వహించారు. ఇల్లు లేని సాలాపు పెంటయ్య అనే యువకుడు తమ ఆవేదనను మంత్రి ముందు వెలిబుచ్చారు. తనకు గత ప్రభుత్వం ఇచ్చిన మూడు సెంట్ల భూమి గ్రామ అవసరాలకు తీసుకున్నారని, స్థలం కేటాయించాలని అధికారులు, ప్రజా ప్రతినిధులు చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోలేదని ఆరోపించారు. అనంతరం రూ.10.30లక్షలతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొర్లి సూరిబాబు, అక్కిరెడ్డిపాలెం సచివాలయ కన్వీనర్ నారపిన్ని ప్రసాద్, మామిడి ధనలక్ష్మి, సీరంశెట్టి అప్పలరాజు, సాలాపు అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ బోయినపల్లి రఘు, రాజశేఖర్, బొండా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ మండల ఇన్‌ఛార్జిగా అప్పారావు

ప్రజాశక్తి-సబ్బవరం : ఎంఆర్‌పిఎస్ మండల ఇన్‌ఛార్జిగా మండలంలోని ఆరిపాక పంచాయతీ శివారు చిన యాతపాలెం గ్రామానికి చెందిన మారేడుపూడి కోటి అప్పారావును నియమించినట్లు ఆ సంఘం పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గోటివాడ సామ్రాట్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కోటి అప్పారావును ఎంఆర్‌పిఎస్ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొమ్ము కోటి, నీటిపల్లి ముత్యాల రావు, ఈతలపాక పోలయ్య, చంద్రరావు, శివాజీ పాల్గొన్నారు.

స్పందనకు 191 అర్జీలు

ప్రజాశక్తి - అనకాపల్లి : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి వివిధ సమస్యలపై 191 అర్జీలు వచ్చాయి. కలెక్టర్ రవి పఠాన్ శెట్టి, డిఆర్‌ఓ వెంకటరమణ, ఎస్‌డిసి అనిత దరఖాస్తులను స్వీకరించారు. వికలాంగుల వద్దకు డిఆర్‌ఓ వెంకటరమణ వెళ్లి నేరుగా వారి సమస్యలు తెలుసుకుని దరఖాస్తులను స్వీకరించారు.

ఎస్పీ కార్యాలయంలో 20 ఫిర్యాదులు....

ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వివిధ సమస్యలపై 20 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుదారుల నుంచి నేరుగా ఎస్పీ గౌతమి శాలి దరఖాస్తులను స్వీకరించారు. చట్ట పరిధిలో వారి సమస్యలు పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

ప్రజాశక్తి- సబ్బవరం : మండలంలో ఉపాధి హామీ పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయ టీం సభ్యులు, ఎస్ వి సునీల్, సిబ్బంది ఎం.లక్ష్మి సోమవారం పరిశీలించారు. సబ్బవరం పంచాయతీ అదిరెడ్డి పాలెంలో మట్టి రోడ్డు పనులు, అమృతపురంలో రింగ్ ట్రెంచ్ పనులు, అసకపల్లిలో చెరువు పనులను పరిశీలించారు. ఉపాధి హామీ పనుల తీరు ను అడిగి తెలుసుకున్నారు .అనంతరం రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఎం. శ్రీనివాసరావు, క్లస్టర్ ఎపిడి మణికుమార్, ఎంపీడీఓ రమేష్ నాయుడు, ఈ సి పరమేష్ పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి- దేవరాపల్లి : స్వచ్ఛ భారత్ మిషన్ పథకంలో భాగంగా దేవరాపల్లి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సామాజిక మరుగుదొడ్ల నిర్మాణానికి మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ అల్లు సూర్యనారాయణ, ఏఈ సిహెచ్ చంద్రశేఖర్ సోమవారం సాయంత్రం స్థల పరిశీలన చేశారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు కృషితో బస్టాండ్ ఆవరణలో సిమెంటు రోడ్డు నిర్మాణం పూర్తయిందని, మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని వారు తెలిపారు.

మాట్లాడుతున్న రాజు

మద్యం దుకాణంతో ఇబ్బందులు

ప్రజాశక్తి-రోలుగుంట:మండలంలోని జె.నాయుడు పాలెం గ్రామంలో ప్రభుత్వ మద్యం దుకాణంతో మహిళలు, పాఠశాల విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని జనసేన పార్టీ చోడవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పివి ఎస్ఎన్.రాజుపేర్కొన్నారు. సోమవారం ఈ మద్యం దుకాణాన్ని ఆయన పరిశీలించారు. పాఠశాల సమీపంలోనే మద్యం దుకాణం ఉండటంతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు.

ప్రసాదాన్ని అందజేస్తున్న సభ్యులు

ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:స్థానిక వాసవి మాతా పంచాయతన దేవాలయంలో ఆర్య వైశ్య సంస్థల ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. వాసవి కన్యకా పరమేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ సభ్యులు అమ్మవారిని అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ అధ్యక్షుడు దేవత కామేష్, ఆంధ్రప్రదేశ్ ఆర్య వైశ్య మహాసభ కార్యనిర్వాహక సభ్యులు వెలగా నారాయణరావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు పెనుగొండ రమేష్, వాసవి ఆయుష్మాన్ క్లబ్ అధ్యక్షుడు కుసుమంచి వెంకటకృష్ణ, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు రాధ పాల్గొన్నారు.

ప్రభావతి పదవీకాలం పొడిగింపు

ప్రజాశక్తి-మాడుగుల:రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గొల్లవిల్లి ప్రభావతి పదవీకాలం పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ప్రభావతి భర్త, ఎం.కోడూరు సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు మాట్లాడుతూ,పదవీ కాలం పొడిగించి నందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. పదవీ కాలం పొడిగింపుపై కోడూరు పిఎసిఎస్ అధ్యక్షులు గొల్లవిల్లి రాజేష్, పడాల అప్పలనాయుడు, పడాల అప్పలరాజు, గోసమ్మ, చింతల మూర్తి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

రచయిత శ్రీను మృతి

ప్రజాశక్తి-రావికమతం:రచయిత, కుమారుడు మరణంతో కుటుంబ సభ్యులు ఒకసారిగా కుప్ప కూలి పోయారు. మండల కేంద్రానికి చెందిన ఉగ్గిన శ్రీను కొంతకాలంగా గుండె సంబంధిత అనా రోగ్యంతో బాధ పడుతున్నారు. శ్రీను డిగ్రీ వరకు విద్యాభ్యాసం పూర్తి చేసుకుని కవితలపై మంచి పట్టు సాధించారు. శ్రీను ఆదివారం సాయంత్రం మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. మృతుడు తన రచనల ద్వారా ప్రకాశం జిల్లా రచయితల సంఘం తరపున తెలుగు ప్రాభవ పురస్కారం, శ్రీశ్రీ కళావేదిక పురస్కారం అందుకున్నారు. తన రచనలకుగాను పున్నమి, ఉస్మానియా తెలుగు రచయితల సంఘం తరపున ప్రశంసా పత్రాలు అందుకున్నారు. పలువురు కళాకారులు సంతాపం ప్రకటించారు.

శ్రీను (ఫైల్‌ఫోటో)

అధ్యాపకులను నియమించాలని..

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన ధర్నా

ప్రజాశక్తి-నక్కపల్లి:నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్తిస్థాయిలో అధ్యాపకులను నియమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగ రమణ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు డిగ్రీ కళాశాల నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులు భర్తీ చేసి, నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ల్యాబ్ సౌకర్యం కల్పించాలన్నారు. డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి మూడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ముగ్గురు అధ్యాపకులతో నడపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పూర్తిస్థాయిలో అధ్యాపకులు లేకపోతే విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన ఎలా అందుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ధర్నా చేపడుతున్న ఎస్ఎఫ్ఐ నేతలు

సొంత భవనం, ల్యాబ్ సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రమణ, బాబ్జి, భువనేశ్వరి, శ్రావణి శివ తదితరులు పాల్గొన్నారు.

పుష్కరిణి అధ్వాన స్థితిపై వినతి

ప్రజాశక్తి-నక్కపల్లి:ఉపమాక వేంకటేశ్వరస్వామి పుష్కరిణి అధ్వాన్నంగా ఉందని, టిటిడి అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోలేదని శ్రీదుర్గా భవానీ సేవా సొసైటీ సెక్రటరీ, గురుభవానీ దవరసింగి రాంబాబు ఆవేదన వెలిబుచ్చారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో ఎంపిడివో సీతారామరాజు, ఈఓపిఆర్‌డి వెంకట నారాయణలకు ఫిర్యాదు చేశారు. మార్చిలో స్వామివారి వార్షిక

ఫిర్యాదు చేస్తున్న రాంబాబు

కల్యాణోత్సవాలు జరుగుతాయని, రాష్ట్రం నలుమూలల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి పుష్కరిణలో స్నానాలు ఆచరిస్తారన్నారు.ప్రస్తుతం ఈ పుష్కరిణి చెరువంతా వ్యర్థాలు, నాచుతో పేరు కు పోయిందని, నీరు రంగుమారి దుర్వాసన వస్తోందని తెలిపారు.ఈ పుష్కరిణిలో స్నానం చేస్తే అంటు రోగాలు వ్యాపిస్తాయని ఫిర్యాదులో రాంబాబు పేర్కొన్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని కోరారు.

సొంత నిధులతో పూడికతీత పనులు

ప్రజాశక్తి-గొలుగొండ:ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూసే కంటే సమస్యను తామే పరిష్కరించుకుంటే

జెసిబితో తొలగిస్తున్న పూడిక

మంచిదని సొంత నిధులను వెచ్చించి డ్రైనేజీలో పేరుకు పోయిన పూడికను తీయించారు. మండలంలో ఏకైక మేజరు పంచాయతీ ఏజెన్సీ లక్ష్మీపురం ప్రధాన రహదారి స్థానిక షిరిడి సాయి ఆలయానికి వెళ్లే మార్గంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. మురుగునీరు ప్రవహించే మార్గం లేక నిల్వగా చేరి దుర్గంధం వెదజల్లుతుంది.అధికారులకు సమస్యను విన్నవించినా ఫలితం లేదు. దీంతో, చందాలు వేసుకొని డ్రైనేజీలో పూడికను తీయించినట్లు స్థానికులు విలేకరులకు తెలిపారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి- కోటవురట్ల:విద్యార్థులు విద్యతో పాటు పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి పి.అప్పారావు సూచించారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన క్విజ్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 16 టీములు పాల్గొన్నాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రూపులకు కళాశాల ప్రిన్సిపాల్ కొండబాబు నగదు బహుమతి అందజేశారు.

క్విజ్‌లో పాల్గొన్న విద్యార్థులు

దాణాను పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు

రాయితీపై దాణా పంపిణీ

ప్రజాశక్తి -కోటవురట్ల: పాడి రైతులకు పశు దాన కొరతను నివారించేందుకు ప్రభుత్వం 50శాతం సబ్సిడీతో సమీకృత పశువుల దాణా అందజేస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ సింహాద్రి అప్పడు తెలిపారు. సోమవారం కోటవురట్ల, మాకవరపాలెం పాడి రైతులకు 12 టన్నుల పశువుల దాణా అందజేశారు. కిలో దాణా రూ.12 కాగా రైతులకు రూ.6.50లకు అందజేస్తు న్నామన్నారు. దాణా వినియోగంతో పాల దిగుబడి పెరుగుతుందని తెలిపారు.

స్పందన ఫిర్యాదులు పరిష్కరించాలి

ప్రజాశక్తి -నర్సీపట్నంటౌన్:నిర్ణీత వ్యవధిలో స్పందన ఫిర్యాదులు పరిష్కరించాలని నర్సీపట్నం ఆర్డీవో జయరాం అధికారులను ఆదేశించారు. సోమవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించి బాధితుల నుండి వినతులు స్వీకరించారు. నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ పరిధిలో 12 మండలాల నుండి 25 వినతులు వచ్చాయి. ఇందులో అధికంగా భూ సమస్యలపైనే ఫిర్యాదులు అందాయి. స్పందన వినతులు త్వరి తగతిన పరిష్కరించాలని ఆర్డీవో అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

వినతిపత్రాన్ని స్వీకరిస్తున్న ఆర్‌డిఓ

పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు ఆచార్యులు

ఓటుహక్కుపై వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి- నక్కపల్లి:ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ప్రాధాన్యత పై సోమవారం మండలస్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం పోటీలను తెలుగు ఉపాధ్యాయులు ఎన్‌విఎస్ఆచార్యులు నిర్వహించారు. తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రి, ఎలక్షన్ డిటి తాతాచార్యులు ఆదేశాల మేరకు ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.ఈ పోటీలను హైస్కూల్ హెచ్ ఎం రాణీలలిత, తాతాచార్యులు, ఎపిక్ సీనియర్ అసిస్టెంట్ పాప పరిశీలించారు.ఈనెల 25 న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఉన్నతాధికారులు చేతుల మీదుగా విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వినతి పత్రం చూపుతున్న అప్పలరాజు

ఆసుపత్రిలో రోగులకు ఆహారం పెట్టాలి

- స్పందనలో సిపిఎం వినతి

ప్రజాశక్తి-నక్కపల్లి:నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి సమయంలో భోజనాలు పెట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం స్పందనలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ, గత 2 సంవత్సరాలుగా నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో భోజనాలు పెట్టలేదని, దీంతో రోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.మంచి నీరు సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రస్తుతం 30 పడకల నుండి 50 పడకలకు ఆసుపత్రి స్థాయిని పెంచారని, దీంతో కారణంగా పాత బోరువెల్ నుండి వస్తున్న నీరు ప్రస్తుతానికి సరిపోవడం లేదని ,దీనివలన బాత్ రూమ్ లు వాడకానికి రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రోగులకు ఇబ్బందులు కలగకుండా సరిపడా నీరు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఎం.మహేష్ బాబు,బి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

తరలి వచ్చిన భక్తులు

ఘనంగా గౌరీ పరమేశ్వరుల పండగ

ప్రజాశక్తి-మాకవరపాలెం: మండలంలో గంగవరం పంచాయతీలో సోమవారం గౌరీ పరమేశ్వరుల పండగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో మహిళలు పలు రకాల పిండి వంటలతో ఊరేగించారు. ఈ సందర్భంగా నేల, చిటికల, బిందెల డాన్సు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్య వరలక్ష్మి, మాజీ సర్పంచ్ రమణ పాల్గొన్నారు.

పోర్టు ఆసుపత్రిని ప్రైవేటుపరం చేయొద్దు : సిపిఎం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : పోర్టు ఆసుపత్రిని పిపిపి పేరుతో ప్రైవేటుకు కట్టబెట్టే నిర్ణయాన్ని పోర్టు బోర్డు వెంటనే విరమించుకోవాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విశాఖ నగరంలోని సాలిగ్రాంపురం ప్రాంతంలో పోర్టు గోల్డెన్ జూబ్లీ ఆసుపత్రిని నిర్వహిస్తోందన్నారు. పోర్టు నిధులతో ఆసుపత్రిని నిర్మించి, మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లు కలిపి సుమారు 19 వేల కుటుంబాలు వైద్య సేవలు పొందుతున్నాయన్నారు. ఇక్కడలేని సూపర్ స్పెషాలిటీ వైద్యానికి కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫర్ చేసే సదుపాయం ప్రస్తుతం వుందన్నారు. ఈ ఆసుపత్రినే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలన్నది ఉద్యోగులు, పెన్షనర్ల డిమాండ్‌గా ఉందన్నారు. దీనిని సాకారం చేయాల్సిన బాధ్యత పోర్టు యాజమాన్యానిదని తెలిపారు. దీనికి విరుద్ధంగా ఆసుపత్రిని ప్రయివేటుకు కట్టబెట్టాలని నిర్ణయించడం దారుణమన్నారు. ప్రజల సంపదను ప్రైవేటుకు దోచిపెట్టడం, ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబాల వైద్యాన్ని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టడం బాధ్యతారాహిత్యమే అవుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థగా పోర్టు సామాజిక బాధ్యతను నిర్వహించాలన్నారు. మల్కాపురం ప్రాంతంలో అత్యంత ప్రమాణాలతో నడిచి, అనేక మందిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దిన పోర్టు పాఠశాల, కళాశాలను తొలగించారన్నారు. దీంతో పేద విద్యార్థులు కష్టాల్లో పడ్డారన్నారు. పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పటల్ జాతీయ రహదారి పక్కనే అత్యంత కీలక ప్రదేశంలో ఉందన్నారు. దీనికి ఆనుకొని ఉన్న పోర్టు భూములు అత్యంత విలువైనవని తెలిపారు. ఈ భూములను, ఆసుపత్రిని పిపిపి పేరుతో ప్రైవేటుకిస్తే ఉద్యోగులకు లాభమని అధికారులు నమ్మబలుకుతున్నారని, ఇది వాస్తవ విరుద్ధమని అన్నారు. ప్రైవేటీకరణ అంటేనే ఆస్తులు పోగు చేసుకోవడం తప్ప ప్రజల ప్రయోజనాలు పట్టవన్నది జగద్వితం అన్నారు. ప్రైవేటీకరణ వల్ల నేడున్న వైద్యమే దూరమవుతుందన్నారు. భారాలు పెరుగుతాయని, వైద్యానికి రక్షణ ఉండదని తెలిపారు. కనుక తక్షణమే పోర్టు ఆసుపత్రి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు, సంఘాలు, ప్రజలు ఈ నిర్ణయాన్ని ప్రతిఘటించాలని విజ్ఞప్తి చేశారు.

పూల్ వర్కర్లను కొనసాగించాలి

డిఎల్‌బిలో క్యాజువల్‌గా పని చేస్తున్న సుమారు 260 మంది పూల్ కార్మికులను తొలగిస్తూ బోర్డు నిర్ణయించడం దుర్మార్గమన్నారు. దీర్ఘకాలంగా వీరు సేవలందిస్తున్నారని తెలిపారు. పర్మినెంట్ ఉద్యోగి చేసే పనులు వీరు చేస్తున్నట్టు చెప్పారు. చట్ట ప్రకారం వీరిని పర్మినెంటు చేయాల్సి ఉన్నప్పటికీ తొలగించాలని నిర్ణయించడం సరికాదన్నారు. పోర్టు బోర్డు నిర్ణయంతో కార్మికుల కుటుంబాలు వీధినపడతాయని తెలిపారు. బోర్డు నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని, కార్మికులను పర్మినెంటు చేయాలని డిమాండ్ చేశారు.

వంటావార్పు చేపడుతున్న బాధితులు

రెండో రోజూ నిరసన

ప్రజాశక్తి-కొత్తకోట: ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ తమ భూములు ఆక్రమించందంటూ సంఘటనా స్థలంలో బాధితులు చేపట్టిన నిరసన దీక్ష సోమవారం రెండవ రోజుకు చేరుకున్నాయి. బాధనపాడు గ్రామానికి చెందిన పిల్లా అచ్చారావు కుటుంబ సభ్యులకు చెందిన సర్వే నెంబర్ 54 లో సుమారు 8 ఎకరాల భూమిని రియల్ ఎస్టేట్ సంస్థ ఆక్రమించిందంటూ కుటుంబ సభ్యులు నిరసన చేపట్టిన సంగతి తెలిసిందే. వీరిలో వీసం వరలక్ష్మి, కసా రత్నం దీర్ఘకాళిక వ్యాధులతో ఉన్నప్పటికీ మంచాల పైనే సంఘటనా స్థలంలో వంటా వార్పు చేసుకొని నిరసన చేపట్టారు.

సందర్శించిన అధికారులు

బాధనపాడులో నిరసన చేపట్టిన దీక్షా శిబిరాన్ని రావికమతం ఎస్ఐ ఉమామహేశ్వరరావు, మండల ఆర్ఐ చినబ్బాయి, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు శివ తదిత రులు సోమవారం సందర్శించారు. వ్యాధితో బాధపడుతున్న మహిళలను సొంత గ్రామాలకు తరలించాలని నచ్చజెప్పారు.

హైస్కూల్‌లో విచారణ

ప్రజాశక్తి -నర్సీపట్నంటౌన్: రెండు రోజుల క్రితం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ నర్సీపట్నం లోని పలు పాఠశాలల తనిఖీ చేసిన విషయం తెలిసిందే. పాఠశాలల్లో నాడు నేడు పనులు పరిశీలించి ఇద్దరు అధికార్లను సస్పెండ్ చేశారు. పెదబడ్డేపల్లి హైస్కూల్లో బోధనా తరగతుల నిర్వహణపై ఉపాధ్యాయులపై అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు విచారణకు ఆదేశించారు. దీనిపై డీఈవో కమిటీ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఈఓ ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో పెద్ద బొడ్డేపల్లి హైస్కూల్ లో సోమవారం విచారణ చేపట్టారు. ఈ నివేదికను డి. ఈఓకు అందజేస్తామని డిప్యూటీ డీఈఓ విలేకరులకు తెలిపారు.

ఇంటర్వ్యూ చేస్తున్న అధికారులు

వాలంటీర్ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-కోటవురట్ల: మండలంలో కైలాసపట్నం, సుంకపూరు, పీకే పల్లి గ్రామాలలో ఖాళీగా ఉన్న ఒక్కొక్క వాలంటీర్ పోస్టులకు ఎంపీడీవో చంద్రశేఖర్ సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. 14 మంది దరఖాస్తు చేసుకోగా ఇంటర్వ్యూకు 8 మంది హాజరైనట్లు తెలిపారు. ఎంపికైన వారికి 25న నియామక పత్రాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి ప్రేమ్‌కుమార్, గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్ జగదీశ్వరరావు పాల్గొన్నారు.

రూ.45 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి- చీడికాడ: అడవి అగ్రహారంలో జనసైనికుడు దారబోయిన రాము మరణించడంతో బాధిత కుటుంబానికి మాడుగుల నియోజకవర్గం జనసేన నాయకులు, జనసైనికులు సమకూర్చిన రూ.45000 లను ఆ పార్టీ చోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ పీవీఎస్ఎన్ రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గండి దుర్గప్రసాద్, ముర్రు ఈశ్వర్, జీవి మూర్తి, మజ్జి కృష్ణ పాల్గొన్నారు.

నగర మార్కెట్లోకి హ్యుందాయ్ కొత్త కార్లు

కారును ఆవిష్కరిస్తున్న గాది శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : శ్రీ జయలక్ష్మి ఆటోమోటివ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నగరంలోని రామాటాకీస్, గాజువాకల్లో లక్ష్మీ హ్యుందాయ్ షోరూం బ్రాంచిల్లో సోమవారం న్యూ హ్యుందాయ్ ఆరా, న్యూ హ్యుందాయ్ గ్రాండ్ ఐ 10 నియోస్ పేరిట రెండు కొత్త కార్లను ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ విభాగం ప్రభుత్వ సలహాదారు గాది శ్రీధర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామాటాకీస్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హ్యుందాయ్ కార్లను నగర ప్రజలకు అందుబాటు ధరలో అందిస్తున్న లక్ష్మీ హ్యుందాయ్ సంస్థ సేవలను అభినందించారు. ఉత్తమమైన సౌకర్యాలు కలిగి అధునాతన మోడల్ కార్లను వినియోగదారులకు అందించడంలో హ్యుందాయ్ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. లక్ష్మీ హ్యుందాయ్ సిఇఒ వి.శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్త హ్యుందాయ్ ఆరా కస్టమర్ డ్రైవింగ్ అనుభవాలను, వారి ఆకాంక్షలకు మించిన బహుళ ఉత్తమ ఇన్ క్లాస్ ఫీచర్లు, సాంకేతికతలను కలిగి ఉందని తెలిపారు. నూతన కస్టమర్ల కోసం స్మార్ట్ మొబిలిటీని అందుబాటులోకి తెచ్చామన్నారు. ఐదేళ్లుగా ఎన్నో నూతన మోడళ్లను మార్కెట్లోకి తీసుకొస్తున్నామన్నారు. న్యూ హ్యుందాయ్ గ్రాండ్ ఐ 10 నియోస్ ధర రూ.5,68,500 (ఎక్స్-షోరూమ్)గానూ, న్యూ హ్యుందాయ్ ఆరా ధర రూ.6,29,600 (ఎక్స్-షోరూమ్)గానూ ఉందన్నారు. కార్యక్రమంలో అకౌంట్స్ అండ్ ఫైనాన్స్ జిఎం కిశోర్ కుమార్, షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

కారును ఆవిష్కరిస్తున్న అతిథులు

సమాచారం లేకుండా.. ప్రజాభిప్రాయ సేకరణ దుర్మార్గం

-సిపిఎం, గిరిజన సంఘం, వ్యకాస నేతలు

ప్రజాశక్తి-మాడుగుల: కలర్ గ్రానైట్ అనుమతుల కోసం ఈనెల 16న కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పండగ రోజున సమాచారం లేకుండా హడావిడిగా చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం దుర్మార్గమని, దీన్ని రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కార్లి భవాని డిమాండ్ చేశారు. సోమవారం శీతలబంద, గొర్రెగడ్డ తదితర ప్రాంతాలలోని గ్రానైట్ క్వారీలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కనీసం గ్రామాలలో దండోరా కూడా వేయకుండా రహస్యంగా జరపడం అన్యాయమని విమర్శించారు. ఇప్పటికే గ్రానైట్ తవ్వకాల కారణంగా చుట్టుపక్కల అనేక గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటాయని, కాలుష్యం విపరీతంగా పెరిగి పోయిందని తెలిపారు. చుట్టుపక్కల అనేక గ్రామాలలో భూములు వ్యవసాయానికి పనికి రాకుండా పోయాయని తెలిపారు. గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలోనే తవ్వకాలు జరపాలనే నిబంధన ఉందని, కనీసం 200 మీటర్లు కూడా దూరం లేకుండా తవ్వకాలు చేపట్టడం అన్యాయమన్నారు. మాడుగుల మండలం మైనింగ్ జోనుగా గుర్తింపు పొందిందని, అక్రమాలతో అనుమతులు పొంది ఇష్టానుసారంగా మైనింగ్ కార్యకలాపాలు ఈ ప్రాంతంలో జరుగు తున్నాయన్నారు. దీంతో వందలాది గిరిజన కుటుంబాలు నాశనం అవుతున్నాయన్నారు. ఈ కారణంగా రహదారులు నాశనం అవుతున్నాయని, అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మైనింగ్ కార్యకలాపాల కారణంగా భవిష్యత్తులో మండలంలోని అనేక గ్రామాలు సర్వనాశనం అవ్వడం ఖాయమని అన్నారు. మైనింగ్ కారణంగా అనేక గ్రామాలలో పొల్యూషన్ సమస్య వచ్చిందని, అనేకమంది వివిధ వివిధ రకాల వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచించకపోతే అనేక గిరిజన గ్రామాలు సర్వనాశనం ఖాయమన్నారు. ఈ ప్రాంతం ఎడారిగా మారకముందే ఈనెల 16న జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకన్న